RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

నేటి ప్రసాదం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు
తెలుగు రాష్ట్రాల్లో
విలేకరులు కావలెను.

అర్హతలు:
- పత్రికారంగంలో అసక్తి కలిగి ఉండాలి.
- తెలుగు భాషపై పట్టు ఉండాలి.
- రిపోర్టింగ్ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.
- స్థానిక సంఘటనలు వెలికితీసే అవగాహనం ఉండాలి.
- సమాజ సేవ చేయగల ఉత్సాహం ఉండాలి.
- అనుభవం లేనివారికి శిక్షణ ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి:
+91 90004 05386

హైదరాబాద్ | ఆదివారం 19-7-2026 | సంచిక: 13 | సంఖ్య: 290 పేజీలు: 8 | వెల: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి



## గుంటూరులో మహిళపై టీడీపీ నేత దాడి ఘటనపై

# జగన్ ఆగ్రహం

బుధవారం ఘటన జరిగితే మూడు రోజులు కప్పిపుచ్చారని ఆరోపణ

ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని తీవ్ర విమర్శలు

ఇదేనా సుపరిపాలన, మహిళా భద్రత అంటూ సర్కారుకు ప్రశ్నలు

మహిళల ఆగ్రహం ప్రభుత్వానికి బుద్ధి చెబుతుందని హెచ్చరిక

గుంటూరులో ఒక మహిళను వివస్త్రను చేసి, టీడీపీ నాయకుడు దాడికి పాల్పడిన ఘటన మానవత్వానికే మచ్చ అని, రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణ ఎంత ఘోరంగా విఫలమైందో చెప్పడానికి ఇది నిలువెత్తు 2లో

## 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు ప్రకటించిన

# కేంద్ర ప్రభుత్వం

'భ్రమయుగం' చిత్రానికి ఉత్తమ నటుడిగా మమ్ముట్టి ఎంపిక

'చందు ఛాంపియన్' చిత్రానికి కార్తీక్ ఆర్యన్ కు కూడా ఉత్తమ నటుడు అవార్డు

ఉత్తమ తెలుగు చిత్రంగా నిలిచిన 'కమిటీ కుర్రోళ్లు'

ఉత్తమ చిత్రంగా 'ఆర్టికల్ 370', ఉత్తమ నటిగా యామీ గౌతమ్

'పుష్ప 2', 'కల్కి', 'లక్కీ భాస్కర్' చిత్రాలకు పలు విభాగాల్లో అవార్డులు




భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం న్యూఢిల్లీలో ప్రకటించింది.

# బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

## కేసీఆర్ కుటుంబీకులు నిజాం రాజును మించిన ధనవంతులుగా మారారు



ఘట్‌కేసర్‌లో అందెశ్రీ స్మృతివనానికి భూమిపూజ

అందెశ్రీ ఒక ఆత్మబంధువు అని కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి

కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు

ఏడాదిలోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడి

తాను సీఎంగా ఉండగా బీఆర్ఎస్ అధికారంలోకి రాదని స్పష్టం

కేసీఆర్ కుటుంబం వందలాది ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించుకుందని, వారు నిజాం రాజును మించిన ధనవంతులుగా ఎదిగారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రముఖ కవి, గాయకుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిదాత అందెశ్రీ గౌరవార్థం ఘట్‌కేసర్‌లో నిర్మించనున్న 'అందెశ్రీ స్మృతివనం' పనులకు ముఖ్యమంత్రి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో

## భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి

# ముహూర్తం ఖరారు

ఆగస్టు 1న చరిత్రలో నిలిచిపోయేలా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం: సీఎం చంద్రబాబు

ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది మైలురాయి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్య

జీఎంఆర్ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ తొలిదశ వ్యయం రూ. 4,592 కోట్లు

తొలిదశలో ఏటా 63 లక్షల మంది ప్రయాణికులకు సేవలు



2లో

# 'ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క'..

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

- ఉద్యోగాలపై కాంగ్రెస్‌ను నిలదీసిన కేటీఆర్
- 70 వేల ఉద్యోగాలపై బహిరంగ సవాల్
- నోటిఫికేషన్లు కాదు.. లూటిఫికేషన్ జరుగుతోందని విమర్శ
- హామీలు నెరవేర్చకపోతే యువతే తీర్పు చెబుతుందన్న వ్యాఖ్య
- యువ సంగ్రామ సదస్సులో మాట్లాడిన కేటీఆర్

తెలంగాణలో ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఉద్యోగ 'నోటిఫికేషన్ల' స్థానంలో 'లూటిఫికేషన్లు' చేస్తున్నారని విమర్శించారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ' సదస్సులో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

"రేవంత్ గుర్తు పెట్టుకో.. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటుంది" అని హెచ్చరించారు. "ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి




# అంతరిక్షాన్ని తాకిన అంకురం..

కక్ష్యలోకి విజయవంతంగా పేలోడ్లు

నింగిలోకి దూసుకెళ్లిన భారత తొలి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1'

సొంత ప్రైవేట్ ఆర్బిటల్ లాంచ్ సామర్థ్యం కలిగిన మూడో దేశంగా భారత్

మొదటి ప్రయత్నంలోనే చరిత్ర సృష్టించిన హైదరాబాద్ స్టార్టప్



2లో

# ఉద్ధవ్ ఠాక్రేకు భారీ షాక్..

## ఆరుగురు ఎంపీలు షిండే వర్గంలో విలీనం

ఈ విలీనానికి ఆమోగం తెలిపిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

లోక్‌సభలో 13కి పెరిగిన షిండే వర్గం బలం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందే ఈ కీలక పరిణామం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి సరిగ్గా రెండు రోజుల ముందు శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రేకు లోక్‌సభలో భారీ ఎదురుదెబ్బ



2లో

# మాజీ ప్రధాని దేవెగౌడ భార్య చెన్నమ్మ కన్నుమూత

బెంగళూరు ఆసుపత్రిలో గుండెపోటుతో తుదిశ్వాస

శ్వాసకోశ సమస్యతో బుధవారం ఆసుపత్రిలో చేరిన చెన్నమ్మ

మృతి చెందిన సమయంలో ఆసుపత్రిలోనే దేవెగౌడ, కుమారస్వామి



# 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం న్యూఢిల్లీలో ప్రకటించింది. 2024 సంవత్సరానికి గాను ప్రకటించిన ఈ అవార్డులలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి మరోసారి తన నటనతో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. 'భ్రమయుగం' చిత్రంలో ప్రదర్శించిన అద్భుత నటనకు గాను ఆయన ఉత్తమ నటుడిగా నిలిచారు. ఆయనతో పాటు 'చందు ఛాంపియన్' చిత్రానికి కార్తీక్ ఆర్యన్ కూడా ఈ పురస్కారాన్ని సంయుక్తంగా గెలుచుకున్నారు. ఉత్తమ నటిగా బాలీవుడ్ భామ యామీ గౌతమ్ (ఆర్టికల్ 370) ఎంపికయ్యారు. అదే సమయంలో, చిన్న సినిమాగా విడుదలై విమర్శకుల ప్రశంసలతో పాటు బాక్సాఫీస్ వద్ద విజయం సాధించిన 'కమిటీ కుర్రోళ్లు' ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికై తెలుగు సినిమా గౌరవాన్ని ఇనుమడింపజేసింది. ఈ ఏడాది అవార్డులలో కంటెంట్ ఆధారిత చిత్రాలతో పాటు కమర్షియల్ చిత్రాలు కూడా సత్తా చాటాయి. బాలీవుడ్ చిత్రం 'ఆర్టికల్ 370' ఏకంగా మూడు ప్రధాన పురస్కారాలను కైవసం చేసుకుంది. ఈ చిత్రం ఉత్తమ చిత్రంగా నిలవడమే కాకుండా, ఇందులో అద్భుత నటన కనబరిచిన యామీ గౌతమ్‌ను ఉత్తమ నటి పురస్కారం వరించింది. ఇదే చిత్రానికి శశ్వత్ సచ్‌దేవ్ ఉత్తమ సంగీత దర్శకుడిగా ఎంపికయ్యారు.

**ప్రధాన పురస్కారాల విజేతలు:**




**ఉత్తమ చిత్రం:** ఆర్టికల్ 370
**ఉత్తమ నటులు:** మమ్ముట్టి (భ్రమయుగం), కార్తీక్ ఆర్యన్ (చందు ఛాంపియన్)
**ఉత్తమ నటి:** యామీ గౌతమ్ (ఆర్టికల్ 370)
**ఉత్తమ దర్శకుడు:** రాజ్‌కుమార్ పెరియసామి (అమరన్)
**ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం:** కల్కి 2898 ఏడీ

**తెలుగు సినిమాకు అవార్డుల పంట**

ఈసారి జాతీయ అవార్డులలో తెలుగు చిత్ర పరిశ్రమ పలు విభాగాల్లో తనదైన ముద్ర వేసింది. 'కమిటీ కుర్రోళ్లు' ఉత్తమ తెలుగు చిత్రంగా నిలవడమే కాకుండా, ఈ చిత్రానికి పనిచేసిన పి. రవికుమార్‌కు ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ అవార్డు లభించడం విశేషం. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో విడుదలై విజయం సాధించిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా ఎంపికైంది. దీంతో పాటు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ (నితిన్ జిహానీ చౌదరి) అవార్డును కూడా గెలుచుకుంది. 'పుష్ప 2' చిత్రం కోసం దర్శకుడు సుకుమార్ ఉత్తమ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే రచయితగా పురస్కారం అందుకోగా, ఇదే చిత్రానికి దీపాలి నూర్, శీతల్ శర్మ ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్లుగా నిలిచారు. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన 'లక్కీ భాస్కర్' చిత్రానికి గాను దర్శకుడు వెంకీ అట్లూరి ఉత్తమ సంభాషణల రచయితగా జాతీయ అవార్డును గెలుచుకున్నారు. ఇక '35 ఇది చిన్న కథ కాదు' చిత్రం ఉత్తమ బాలల చిత్రంగా ఎంపికవగా, అందులో నటించిన పలువురు బాల నటులకు కూడా అవార్డులు దక్కాయి.

**ఇతర ముఖ్యమైన అవార్డులు**

తమిళ చిత్రం 'అమరన్' పలు సాంకేతిక విభాగాల్లో అవార్డులను గెలుచుకుంది. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన రాజ్‌కుమార్ పెరియసామి ఉత్తమ దర్శకుడిగా, జి.వి. ప్రకాష్ కుమార్ ఉత్తమ నేపథ్య సంగీత దర్శకుడిగా, ఆర్. కలైవన్నన్ ఉత్తమ ఎడిటర్‌గా నిలిచారు. 'మహారాజా' చిత్రానికి గాను ఆనందు అరసు ఉత్తమ యాక్షన్ డైరెక్టర్‌గా, సచనా నమిదాస్ ఉత్తమ సహాయ నటిగా ఎంపికయ్యారు.

**ప్రాంతీయ భాషల్లో ఉత్తమ చిత్రాలు:**
**తెలుగు:** కమిటీ కుర్రోళ్లు **తమిళం:** రాయన్
**హిందీ:** శ్రీకాంత్ **మలయాళం:** ఫెమినా ఫాతిమా
కన్నడ: మిథ్య

# బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

ఆయన ప్రసంగిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "దొరల గడీల ముందు తలవంచను" అని చాటిచెప్పిన ధైర్యశాలి అందెశ్రీ అని ముఖ్యమంత్రి కొనియాడారు. ప్రజల కవిగా, గాయకుడిగా అందెశ్రీ అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయనను తన 'ఆత్మబంధువు'గా అభివర్ణించారు. గత పాలకులు ఆయన వంటి గొప్ప కళాకారులను విస్మరించారని మండిపడ్డారు. ఇదే క్రమంలో, కల్వకుంట్ల కుటుంబంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతను పట్టించుకోకపోవడంతో వారు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఏళ్ల తరబడి గ్రూప్-1 వంటి పరీక్షలు కూడా నిర్వహించలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకు భిన్నంగా, తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే సుమారు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, అభ్యర్థుల తల్లిదండ్రుల సమక్షంలోనే నియామక పత్రాలను అందజేస్తున్నామని తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌ల నిర్మాణం కోసం కేసీఆర్ కుటుంబం తెలంగాణ సంపదను దోచుకుందని, మళ్లీ ఎవరైనా అటువంటి ప్రయత్నం చేస్తే ఎదిరించడానికి అందెశ్రీ పాట రూపంలో పుడతాడని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందెశ్రీని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని దుయ్యబట్టారు. ప్రజాకవి గద్దర్‌ను సైతం ప్రజాభవన్ గేటు వద్ద ఎర్రటి ఎండలో నిలబెట్టి అవమానించారని మండిపడ్డారు. వారిద్దరిని అవమానించినప్పుడే దొరల పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## మాజీ ప్రధాని దేవెగౌడ భార్య చెన్నమ్మ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన భార్య చెన్నమ్మ (80) శనివారం కన్నుమూశారు. బెంగళూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, తీవ్ర గుండెపోటుతో ఆమె తుదిశ్వాస విడిచారు. శ్వాసకోశ సంబంధిత సమస్యల కారణంగా చెన్నమ్మ బుధవారం రాత్రి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చేరారు. ఆమె ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతున్నట్లు కనిపించినప్పటికీ, శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఆ సమయంలో ఆమె భర్త దేవెగౌడ, కుమారుడు, కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామితో పాటు ఇతర కుటుంబ సభ్యులు ఆసుపత్రిలోనే ఉన్నారు. 1954లో దేవెగౌడతో చెన్నమ్మ వివాహం జరిగింది. వీరికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి, ఎమ్మెల్యే హెచ్.డి. రేవణ్ణ సుపరిచితులు. తన భర్త ఎమ్మెల్యే స్థాయి నుంచి దేశ ప్రధాని పీఠం అధిరోహించినా, చెన్నమ్మ మాత్రం ఎప్పుడూ రాజకీయాలకు, ప్రచారానికి దూరంగా ఉంటూ నిరాడంబర జీవితాన్నే గడిపారు. హసన్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆమె, తన పూర్తి సమయాన్ని కుటుంబ బాధ్యతలకే అంకితం చేశారు. తన రాజకీయ ప్రస్థానంలో ఆమె అందించిన అండదండలు, త్యాగాల గురించి దేవెగౌడ పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారు. 2001లో హసన్‌లోని తమ స్వగ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో జరిగిన యాసిడ్ దాడి నుంచి ఆమె తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. చెన్నమ్మ మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## గుంటూరులో మహిళపై టీడీపీ నేత దాడి ఘటనపై జగన్ ఆగ్రహం

నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఈ దారుణానికి చంద్రబాబు ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని ఆయన విమర్శించారు. ఈ ఘటన బుధవారమే జరిగినా, మూడు రోజులపాటు దానిని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని, చివరకు ఆ వీడియోలు సోషల్ మీడియాలో బయటకు వచ్చి రాష్ట్ర ప్రజలంతా ఈ పరిపాలనను అసహ్యించుకున్న తర్వాతే ప్రభుత్వం స్పందించిందని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పుడు తానేదో గొప్పగా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు హడావుడి చేయడం మరింత సిగ్గుచేటని అన్నారు. ఆ వీడియోలను కప్పిపుచ్చడంపై చూపిన శ్రద్ధను నిందితులను పట్టుకోవడంపై చూపలేదని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తనపై తొలిసారి దాడి జరిగిన వెంటనే బాధితురాలు పోలీసులను ఆశ్రయించినప్పుడు వారు స్పందించి ఉంటే, ఆ తర్వాత ఇంతటి ఘోరం జరిగేది కాదు కదా అని ప్రశ్నించారు. ఆమె ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేసి, నిందితులను అదుపులోకి తీసుకుని ఉంటే ఈ దారుణం జరిగేదా? అని నిలదీశారు. ఫిర్యాదు చేసిన మహిళకు రక్షణ కల్పించకుండా మౌనం వహించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. "అసలు పోలీస్ స్టేషన్లు ఉన్నది ఎందుకు? బాధితుల ఫిర్యాదులను స్వీకరించడానికా? లేక అధికార పార్టీ నాయకులు ఏం చెబితే అది చేయడానికా? బాధితురాలికి అండగా నిలవకపోగా, పంచాయితీలు చేయడానికి ప్రయత్నిస్తారా? వీడియోలు బయటకు వస్తేనే చట్టం మేల్కొంటుందా? బాధితురాలి ఫిర్యాదుకు విలువ లేదా? నేరం జరుగుతున్నప్పుడు స్పందించకుండా, ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికిన తర్వాత చర్యల పేరుతో నాటకాలు ఆడటం ఏ రకమైన పోలీసింగ్? రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులపై ఈ చంద్రబాబు ప్రభుత్వం కావాలనే దాడులను ప్రోత్సహించింది.

## భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి

# ముహూర్తం ఖరారు

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది. విశాఖపట్నం సమీపంలోని భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో గత కొంతకాలంగా ప్రారంభోత్సవ తేదీపై నెలకొన్న ఊహాగానాలకు తెరపడింది. శనివారం సాయంత్రం విమానాశ్రయ నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన చంద్రబాబు, ఈ కీలక ప్రకటన చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని పర్యాటకం, పోర్టులు, జాతీయ రహదారులు, పారిశ్రామిక ప్రగతితో కలిసి ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రను 'అన్‌స్టాపబుల్' శక్తిగా మారుస్తుందని ఆయన పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం వద్ద, విశాఖ నగరానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి-16కు సమీపంలో సుమారు 2,200 ఎకరాల విస్తీర్ణంలో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు. ప్రఖ్యాత మౌలిక సదుపాయాల సంస్థ జీఎంఆర్ గ్రూప్‌కు చెందిన 'జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (+ఎం‌రూపా)' ఈ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. తొలి దశలో భాగంగా రూ. 4,592 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టును నిర్మించారు. మొదటి దశలో ఏటా 63 లక్షల (6.3 మిలియన్ల) మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యంతో టెర్మినల్ భవనాన్ని తీర్చిదిద్దారు. భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రెండో దశలో 1.2 కోట్లు, మూడో దశలో 1.8 కోట్ల మందికి విస్తరించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించారు. ఈ ప్రాజెక్టు పలు ప్రభుత్వాల హయాంలో పురోగతి సాధించింది. 2019 ఫిబ్రవరిలో అప్పటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2024 సెప్టెంబర్‌లో ఈ విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం'గా నామకరణం చేశారు. ప్రస్తుతం విశాఖ నగరంలోని ఐఎన్ఎస్ డేగా నేవల్ ఎయిర్‌బేస్ నుంచి కొనసాగుతున్న పౌర విమానయాన కార్యకలాపాలు దశలవారీగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు మారనున్నాయి. ఈ విమానాశ్రయం చుట్టూ 'ఏరోట్రోపాలిస్'ను అభివృద్ధి చేసే ప్రణాళికలు కూడా ఉన్నాయి. ఈ విమానాశ్రయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర పారిశ్రామిక, పర్యాటక రంగాలకు కొత్త ఊపు వస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఉద్ధవ్ ఠాక్రేకు భారీ షాక్..

తగిలింది. ఆయన వర్గానికి చెందిన ఆరుగురు అసమ్మతి ఎంపీలు, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో విలీనం కావడానికి స్పీకర్ ఓం బిర్లా శనివారం అధికారికంగా ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయం ఠాక్రే వర్గానికి రాజకీయంగా తీవ్ర నష్టం చేకూర్చింది. ఈ పరిణామంతో లోక్‌సభలో ఏక్‌నాథ్ షిండే వర్గం బలం 7 నుంచి 13కి పెరిగింది. అదే సమయంలో ఉద్ధవ్ ఠాక్రే వర్గం బలం కేవలం ముగ్గురు ఎంపీలకే పరిమితమైంది. దీనివల్ల సభలో అధికార ఎన్డీఏ కూటమి బలం 319కి చేరింది. జూలై 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. గత జూన్ నెలలో శివసేన (యూబీటీ)కు చెందిన తొమ్మిది మంది ఎంపీలలో ఆరుగురు తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. పార్టీ మౌలిక సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు షిండే వర్గంలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే తమను షిండే వర్గంలో విలీనం చేయాలని కోరుతూ స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. మరోవైపు, పార్టీ ఫిరాయించిన ఆరుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్ ఠాక్రే స్పీకర్‌ను కోరారు. అయితే, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ (9 మందిలో 6 మంది) తమకు ఉందని రెబల్ ఎంపీలు వాదించారు. తాజాగా లోక్‌సభ టేబుల్ ఆఫీస్ జారీ చేసిన సర్క్యులర్‌లో, ఆరుగురు ఎంపీల విలీనాన్ని స్పీకర్ గుర్తించినట్లు అధికారికంగా వెల్లడించారు.

## 'ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క'..

మరో లెక్క. కాంగ్రెస్ ప్రభుత్వానికి యువతే తగిన గుణపాఠం చెబుతుంది. ప్రజలు, నిరుద్యోగ యువత ఈ అవమానాలను ఎప్పటికీ మర్చిపోరు" అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రపంచంలోనే అతిపెద్ద మోసమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్‌నగర్‌లో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఉద్యోగాల క్యాలెండర్‌ను పక్కనపెట్టి జేబులు నింపుకోవడంపైనే దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు 70 వేల ఉద్యోగాలు నిజంగానే ఇచ్చి ఉంటే.. అందుకు సంబంధించిన నోటిఫికేషన్లతో సహా నిరూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అలా నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొని రాహుల్ గాంధీకి జై కొడతానని ప్రకటించారు. ఈ సభ కాంగ్రెస్ చేసిన 'మహాద్రోహాన్ని' యువతకు గుర్తు చేసేందుకేనని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతపై పోలీసులు దాడులు చేయడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. యువత ఆకాంక్షలను అర్థం చేసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో జారీ చేసిన నోటిఫికేషన్లకే ఇప్పుడు నియామక పత్రాలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రెడిట్ తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. ఒక మంత్రి ఒక మాట, మరో మంత్రి మరో మాట చెబుతూ ఉద్యోగాల విషయంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు.

## అంతరిక్షాన్ని తాకిన అంకురం..

'విక్రమ్-1' భూమి చుట్టూ ఉన్న కక్ష్యలోకి చేరుకుని, అందులో ఉన్న టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్లను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంబంధించిన పోస్టుకార్డులను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ ఘనతతో భారతదేశం సొంత ప్రైవేట్ ఆర్బిటల్ లాంచ్ సామర్థ్యం కలిగిన మూడవ దేశంగా నిలిచింది. మూడు దశల ఘన ఇంధన చోదక శక్తిని, అనంతరం ఆర్బిటల్ అడ్జస్ట్‌మెంట్ మాడ్యూల్‌ని ఉపయోగించి, ఈ రాకెట్ సుమారు 450 కి.మీ. ఎత్తులో ఉన్న కక్ష్యను చేరుకుంది. 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, కార్బన్ కాంపోజిట్ నిర్మాణాలతో అత్యంత ఆధునిక సాంకేతికతతో ఈ రాకెట్‌ను రూపొందించారు.

**టీ- హబ్ ప్రోత్సాహంతో..**

బీఆర్ఆఎస్ ప్రభుత్వం హయాంలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన టీ- హబ్ ఈ రాకెట్ విజయంలో భాగస్వామ్యం దక్కించుకుంది. టీ-హబ్‌లోని మౌలిక సదుపాయాలతో ఎదిగిన స్పేస్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్' భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి బాటలు వేసింది. పవన్ కుమార్ చందన, నాగభరత్ డాక ఈ సంస్థను 2018లో ప్రారంభించారు. అంతకుముందు వీరు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో)లో పనిచేశారు. ఈ ప్రాజెక్టుకు ఇస్రో, ఇన్ స్పేస్ సంస్థలు పూర్తి సహకారాన్ని అందించాయి. సుమారు రూ.526 కోట్ల నిధులను సేకరించిన 'స్కైరూట్ ఏరోస్పేస్' ప్రైవేట్ స్పేస్ రంగంలో అగ్రగామిగా ఎదుగుతోంది.

**ఈ ఏడాది ఏడు ప్రయోగాలు: ఇస్రో ఛైర్మన్ నారాయణన్**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కనీసం ఏడు ప్రయోగాలు చేపట్టాలని 'ఇస్రో' లక్ష్యంగా పెట్టుకున్నదని ఆ సంస్థ ఛైర్మన్ వి నారాయణన్ వెల్లడించారు. ప్రస్తుతం రెండు ఉప గ్రహాలు సిద్ధంగా ఉన్నాయని, మరో ఐదు నుంచి ఆరు ఉపగ్రహాలు తుది దశలో ఉన్నాయని తెలిపారు.

**ఒకే దేశం- ఒకే లక్ష్యం: 'స్కై రూట్' సీఈవో పవన్ కుమార్**

భారత అంతరిక్ష రంగంలో 'స్కైరూట్ ఏరోస్పేస్' విజయవంతంగా చేపట్టిన విక్రమ్-1 రాకెట్ ప్రయోగం ఒక చారిత్రక ఘట్టమని ఆ సంస్థ సీఈవో పవన్ కుమార్ చందన పేర్కొన్నారు. 100 శాతం స్వదేశీ పరిజ్ఞానంతోనే రూపొందించిన రాకెట్ మొదటి ప్రయత్నంలోనే కక్ష్యలోకి దూసుకెళ్లడం గర్వించదగిన విషయమన్నారు.

**ఇండియా ఎలాన్ మస్క్**

ప్రముఖ వ్యాపార దిగ్గజం ఎలాన్ మస్క్ స్థాపించిన 'స్పేస్ ఎక్స్', రాకెట్ ల్యాబ్ లాంటి అంతర్జాతీయ సంస్థల సరసన 'స్కైరూట్'ను నిలిపిన సంస్థ సీఈవో పవన్ కుమార్‌ను ఇప్పుడు భారతదేశపు ఎలాన్ మస్క్ అని అంటున్నారు. 1991లో హైదరాబాద్‌లో జన్మించిన పవన్ కుమార్ ఐఐటీ ఖరగపూర్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. అనంతరం ఇస్రోలో శాస్త్రవేత్తగా చేరి, ఆరేండ్లపాటు జీఎస్ఎల్వీ మార్క్-111 వంటి కీలక ప్రాజెక్టులో పనిచేశారు. 2018లో ఉద్యోగాన్ని వదిలి నాగ భరత్ డాకాతో కలిసి స్కై రూట్ ఏరోస్పేస్‌ను స్థాపించారు.

**'యువతలోని ప్రతిభకు నిదర్శనం'**

ఈ రాకెట్ విజయంపై ప్రధాని మోదీ స్పందిస్తూ, భారత అంతరిక్ష ప్రయాణంలో ఇది ఒక చరిత్రాత్మక మలుపని, దేశ యువతలోని ప్రతిభకు నిదర్శనమని కొనియాడారు.

**'విక్రమ్-1' ప్రత్యేకతలు**

'విక్రమ్-1' నాలుగు దశలు కలిగిన రాకెట్. ఇది సుమారు 350 కిలోల బరువున్న పేలోడ్‌లను భూమికి దగ్గరి కక్ష్యలోకి మోసుకెళ్లగలదు.

# అబద్దాలు ప్రచారం చేసేవారికి సోషల్ మీడియాలో చోటు

**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజల గుండెల్లో స్థానం**

**కళాకారులు, కవుల సదస్సులో ఉద్యమకారుల కమిటీ స్పష్టం**

హైదరాబాద్:ప్రజాకవి, పద్మశ్రీ డాక్టర్ అందెశ్రీ జయంతి వేడుకల సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ అమరవీరుల స్మారక చిహ్నం లో రాష్ట్రవ్యాప్త కవులు, కళాకారులు మరియు రచయితలతో ముఖాముఖి సమీక్షా సమావేశాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించింది. ప్రత్యేక సమావేశంలో కమిటీ సభ్యులు మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోతె శోభన్ రెడ్డి, ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, అద్దంకి దయాకర్, ఎస్. రాములు నాయక్ తదితరులు హాజరై, మలిదశ ఉద్యమంలో తమ ఆట పాటలతో ప్రాణవాయువు ఊదిన సాంస్కృతిక పోరాట యోధుల నుండి సలహాలను మరియు సూచనలు నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా మోతె శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాల తీరుపై, సోషల్ మీడియా ప్రచారాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వాళ పొద్దున లేస్తే అబద్దాలు చెప్పే బావమరుదుల మాటలు, వారి అసత్య ప్రచారాలు ఇన్‌స్టాగ్రామ్‌లలో, వాట్సాప్‌లలో గిన్నిస్ బుక్ రికార్డుల రేంజ్‌లో హల్‌చల్ చేస్తుంటాయి. కానీ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి చేస్తున్న చారిత్రాత్మక పనుల గురించి ఆ సోషల్ మీడియా మాధ్యమాల్లో రాదు. మా ముఖ్యమంత్రి పబ్లిసిటీ సీఎం కాదు.. క్షేత్రస్థాయిలో ప్రజల కోసం ప్రాణాలు పెట్టి పనిచేసే సీఎం! ఆయన నాయకత్వంలో మా ప్రభుత్వం సాధించిన విజయాలు సామాన్యమైనవి కావన్నారు. అవన్నీ కంటికి కనిపిస్తున్న నిజాలు. మా ప్రభుత్వం మరియు సీఎం గారు కవులు, కళాకారుల భవిష్యత్తును పూర్తి బాధ్యతతో చూసుకుంటారు. మీ ఆత్మగౌరవాన్ని కాపాడే బాధ్యత మాది. మీరంతా ఈ అద్భుతమైన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, నిజాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలన్నారు. సాంస్కృతిక శాఖలో ఉద్యోగాలు: ఎలాంటి సిఫార్సులు, రాజకీయ రికమండేషన్లు లేకుండా, కేవలం అర్హత, ప్రతిభ ఆధారంగానే నిజమైన కళాకారులను సాంస్కృతిక శాఖలోని ఉద్యోగాలకు ఎంపిక చేయాలని ఇకళాకారులు కోరారు. ఉద్యమ కళాకారుల ఆవేదనను విన్న కమిటీ సభ్యులు స్పందిస్తూ, గతంలో జరిగిన పొరపాట్లను ఖచ్చితంగా సరిదిద్దుతామని హామీ ఇచ్చారు.

# ఎండ్రిన్ మీరు తాగాలి

**బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో వెల్లువెత్తిన నిరసన**

హైదరాబాద్, జూలై 18: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన సభలో ఓ నిరుద్యోగ యువతి కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ఆస్మా అనే యువతి నిలదీశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ పేరుతో యువతను మోసం చేశారని ఆమె మండిపడ్డారు.బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'యువ సంగ్రామ సదస్సు'లో ఆస్మా మాట్లాడుతూ.. రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే వరకు తమ పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి పెద్ద తప్పు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గతంలో నిరుద్యోగులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి చేసిన 'ఎండ్రిన్ తాగాలి' అనే వ్యాఖ్యలను గుర్తుచేస్తూ ఆమె తీవ్రంగా స్పందించారు. "ఎండ్రిన్ తాగాల్సింది మేము కాదు.. నువ్వే. ఊరూరూ తిరిగి నిన్ను గెలిపించిన పాపానికి ముందు నువ్వు, తర్వాత రాహుల్ గాంధీ, ఆ తర్వాత ప్రియాంక గాంధీ తాగాలి" అంటూ సీఎంను ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హామీలపై అడిగితే అరెస్ట్ చేస్తారా

**హైదరాబాద్, జూలై 18:** తెలంగాణలో నిరుద్యోగుల సమస్యలపై, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల విఫలతపై గళమెత్తేందుకు బీఆర్ఎస్ చేపట్టిన 'యువ సంగ్రామ సదస్సు' తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. సరూర్ నగర్ స్టేడియంలో మరికాసేపట్లో ప్రారంభం కానున్న ఈ సదస్సుపై ప్రభుత్వం తొలుత ఆంక్షలు విధించింది. దీంతో, బీఆర్ఎస్ ఏకంగా హైకోర్టు మెట్లెక్కి మరీ న్యాయబద్ధంగా అనుమతి తెచ్చుకుంది. అయితే సభ ప్రారంభానికి ముందే పోలీసులు చర్యలు చేపట్టారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లను పోలీసులు వారి ఇళ్లలోనే హౌస్ అరెస్టు చేశారు.ఈ నిర్బంధంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన నివాసం నుండి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇవాళ ఉదయాన్నే పోలీసులు తనను అరెస్టు చేయడానికి ఇంటికి వచ్చారని ఆయన మండిపడ్డారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్న యువ సంగ్రామ సదస్సుకు తాను వెళ్లాల్సి ఉందని, దానికి హైకోర్టు అనుమతి కూడా ఉందని చెప్పినా పోలీసులు వినలేదన్నారు. తమకు పైనుంచి ఆదేశాలు ఉన్నాయని, మిమ్మల్ని ఎక్కడికీ పోనివ్వద్దని పోలీసులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానం పర్మిషన్ ఇచ్చినా కూడా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో కొనసాగుతున్న ఈ నిర్బంధకాండ నాడు ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని ప్రవీణ్ కుమార్ దుయ్యబట్టారు. ఒకవైపు ఇలాంటి అరాచకాలకు పాల్పడుతూనే, మరోవైపు సిగ్గు లేకుండా ప్రజా పాలన అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# తండ్రికి అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చిన కూతురు

హైదరాబాద్, జూలై 18ద: తెలంగాణకు చెందిన ఓ యువతి తన తండ్రి 50వ పుట్టినరోజున ఆయనకు ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చింది. తన కలల బండిని కళ్ల ముందు చూసిన ఆ తండ్రి ఆనందంతో ఉప్పొంగిపోయారు. భావోద్వేగాన్ని ఆపుకోలేక కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ హృద్యమైన దృశ్యాలను ఆ కూతురు వీడియో తీసి సోషల్ మీడియాలో పంచుకోగా, అది ఇప్పుడు వైరల్‌గా మారి లక్షలాది మంది హృదయాలను కదిలిస్తోంది.వివరాల్లోకి వెళితే.. నందిని కావేరి అనే యువతి తన తండ్రి పుట్టినరోజు కోసం కొన్ని వారాలుగా ఒక సర్‌ప్రైజ్ ప్లాన్ చేసింది. ఇన్నాళ్లూ తన కుటుంబం కోసమే బతికిన నాన్నకు గుర్తుండిపోయే బహుమతి ఇవ్వాలని ఆమె నిర్ణయించుకుంది. పుట్టినరోజునాడు, మొదట వీడియో కాల్‌లో నవ్వుతూ 'హ్యాపీ బర్త్‌డే డాడీ' అని శుభాకాంక్షలు చెప్పింది. ఆ తర్వాత కుటుంబ సభ్యులు ఆమె తండ్రిని ఇంటి బయటకు తీసుకువచ్చారు. అక్కడ ఒక పెద్ద వస్త్రంతో కప్పి ఉంచిన వస్తువును చూపించారు.ఏముందా అని ఆసక్తిగా ఆ గుడ్డను తొలగించిన తండ్రికి అక్కడ కొత్త మోటార్‌సైకిల్ కనిపించింది. దాన్ని చూసి ఆనందంతో ఆయన కళ్లలో నీళ్లు తిరిగాయి. తీవ్రమైన భావోద్వేగంతో అక్కడున్న భార్య, పిల్లలను ఒక్కొక్కరిగా ఆలింగనం చేసుకున్నారు.

**ప్రత్యేక కథనం**

# గంజాయి: క్షణిక మత్తు... జీవితాంతం చీకటి

**యువతను కబళిస్తున్న మాదకద్రవ్యాల ముప్పు -- అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఇదే**



ఒకప్పుడు గంజాయి అనే పదం అడవులు, కొండలు, అక్రమ రవాణాదారులకే పరిమితమై ఉండేది. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నగరాల నుంచి గ్రామాల వరకు, విద్యాసంస్థల నుంచి వినోద కేంద్రాల వరకు గంజాయి అనే మాదకద్రవ్యం తన ప్రభావాన్ని విస్తరిస్తోంది. ముఖ్యంగా యువతనే లక్ష్యంగా చేసుకుని మత్తు మాఫియా తమ వల విసురుతోంది. క్షణిక ఆనందం పేరుతో ప్రారంభమయ్యే ఈ అలవాటు... చివరికి వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.

మాదకద్రవ్యాల నియంత్రణ కోసం భారత ప్రభుత్వం లినార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం--1985 (చీణూూ ూాచ్, 1985)లిను అమలు చేస్తోంది. ఈ చట్టం ప్రకారం గంజాయి వంటి మత్తు పదార్థాల ఉత్పత్తి, అక్రమ రవాణా, విక్రయం, కొనుగోలు, నిల్వ, వినియోగం, పంపిణీ వంటి చర్యలు శిక్షార్హమైన నేరాలు.

**కొత్త రూపంలో విస్తరిస్తున్న మత్తు మాఫియా**

దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ అక్రమంగా గంజాయి సాగు కొనసాగుతోంది. మరోవైపు విదేశాల నుంచి హెరాయిన్, కొకైన్, సింథటిక్ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు కూడా అక్రమ మార్గాల్లో దేశంలోకి చేరుతున్నాయి. పోలీసు శాఖ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (చీజదీ) వంటి సంస్థలు వరుసగా దాడులు నిర్వహిస్తూ అక్రమ రవాణాను అడ్డుకుంటున్నప్పటికీ, నేరస్థులు కొత్త పద్ధతులు అవలంబిస్తూ తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు.

**యువతే ప్రధాన లక్ష్యం**

గంజాయి విక్రేతలు యువతను తమ ప్రధాన లక్ష్యంగా ఎంచుకుంటున్నారు. అందుకోసం వారు

**ఎక్కువగా చేరుకునే ప్రాంతాలు**

పట్టణాలు, పట్టణ శివార్లు కళాశాలలు, విశ్వవిద్యాలయాల పరిసరాలు పబ్బులు, బార్లు పాన్ షాపులు ,కార్మికులు ఎక్కువగా నివసించే ప్రాంతాలు సంతలు, మార్కెట్లు, కొత్త వెంచర్లు, నిర్మానుష్య ప్రాంతాలుతక్కువ ధర, సులభంగా లభించడం, "ఒక్కసారి ప్రయత్నిస్తే ఏమీ కాదు", "స్ట్రెస్ తగ్గుతుంది", "ఫ్యాషన్" వంటి తప్పుడు ప్రచారాలతో యువతను వ్యసనం వైపు నెడుతున్నారు.

**ఒక్క అలవాటు... ఎన్నో నష్టాలు**

గంజాయి వల్ల కలిగే నష్టం కేవలం ఆరోగ్యానికే పరిమితం కాదు. అది వ్యక్తి జీవితంలోని ప్రతి రంగంపై ప్రభావం చూపుతుంది.

**NDPS చట్టం ఏమి చెబుతోంది?**

మత్తు పదార్థాలకు సంబంధించిన నేరాలపై NDPS Act కఠినమైన శిక్షలను నిర్దేశించింది.

**ఈ చట్టం ప్రకారం:**

- గంజాయి ఉత్పత్తి చేయడం
- సాగు చేయడం
- విక్రయించడం
- కొనుగోలు చేయడం
- నిల్వ ఉంచడం
- రవాణా చేయడం
- వినియోగించడం
- అక్రమ కార్యకలాపాలకు సహకరించడం

**అన్నీ శిక్షార్హమైన నేరాలే. శిక్షలు**

- చిన్న పరిమాణం (Small Quantity):

గరిష్టంగా ఒక సంవత్సరం జైలు లేదా జరిమానా లేదా రెండూ.

**మధ్యస్థ పరిమాణం:**

గరిష్టంగా పది సంవత్సరాల జైలు శిక్షతో పాటు **జరిమానా.**

- వాణిజ్య పరిమాణం (Commercial Quantity):

కనీసం పది సంవత్సరాల నుంచి ఇరవై సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు జరిమానా. అవసరమైతే కోర్టు ఇంకా ఎక్కువ జరిమానా కూడా విధించవచ్చు.

**ఆరోగ్యపరంగా**

- మెదడు పనితీరు దెబ్బతింటుంది.
- జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతుంది.
- ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది.
- శారీరక సామర్థ్యం తగ్గుతుంది. మానసికంగా ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు తలెత్తవచ్చు. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం తగ్గుతుంది. తీవ్రమైన మానసిక రుగ్మతలకు దారితీసే అవకాశం ఉంటుంది. సామాజికంగా చదువు, ఉద్యోగంపై ఆసక్తి తగ్గుతుంది.కుటుంబ సభ్యులతో విభేదాలు పెరుగుతాయి.ఆర్థిక బ్బంది లు ఎదురవుతాయి.నేరాలకు పాల్పడే ప్రమాదం కూడా పెరుగుతుంది.

**వ్యసనాన్ని అరికట్టడంలో అందరి బాధ్యత**

- మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించాలి. విద్యాసంస్థలు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఉపాధ్యాయులు, సామాజిక సంస్థలు, స్థానిక ప్రజలు కలిసి యువతలో చైతన్యం తీసుకురావాలి. అవసరమైతే వ్యసన విముక్తి కేంద్రాల ద్వారా చికిత్స అందేలా చూడాలి.

**భవిష్యత్తును కాపాడుకోవాలంటే...**

- యువత దేశానికి వెన్నెముక. వారి చేతుల్లోనే కుటుంబాల భవిష్యత్తు, సమాజ అభివృద్ధి, దేశ ప్రగతి ఆధారపడి ఉన్నాయి. అలాంటి యువత క్షణిక మత్తు కోసం జీవితాన్ని పణంగా పెట్టడం అత్యంత ప్రమాదకరం. స్నేహితుల ఒత్తిడి, ఫ్యాషన్, ఆసక్తి, తాత్కాలిక ఆనందం కోసం తీసుకునే ఒక తప్పు నిర్ణయం జీవితాంతం బాధను మిగల్చవచ్చు.

**ముగింపు**

మత్తు పదార్థాలపై పోరాటం చట్టాలతో మాత్రమే సాధ్యం కాదు. అవగాహన, కుటుంబ బలం, విద్య, సమాజ సహకారం కలిసి వచ్చినప్పుడే ఈ ప్రమాదాన్ని అరికట్టవచ్చు. ప్రతి యువకుడు మత్తుకు దూరంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన కుటుంబాలు, సురక్షితమైన సమాజం, బలమైన దేశం నిర్మాణం సాధ్యమవుతుంది.

- "గంజాయి క్షణిక మత్తును ఇస్తుంది... కానీ జీవితాంతం చీకటిని మిగిల్చే ప్రమాదం ఉంది. మత్తుకు దూరంగా ఉండండి... మీ భవిష్యత్తును మీరే కాపాడుకోండి."



మీ సేవలో
అడ్వకేట్
బంటు భాస్కర్
మొబైల్:
95532
02158

# శ్రీశైలం జలాశయంలో నీటి నిలువలు తక్కువ

**ప్రస్తుతం కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద సాగునీటి విడుదలకు అవకాశం లేదు**

**తాగునీటికే తొలి ప్రాధాన్యం**

**రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



ప్రస్తుత వానాకాలంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఎగువ ప్రాంతాల్లో తగినంత వర్షపాతం నమోదు కాకపోవడం, శ్రీశైలం జలాశయానికి ఆశించిన స్థాయిలో వరద జలాలు చేరకపోవడం వల్ల నాగర్ కర్నూల్ జిల్లాలో సాగునీటి పరిస్థితి క్లిష్టంగా మారిందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి సరఫరాను నిరంతరాయంగా కొనసాగించడమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, అందువల్ల మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీటి పథకం (ఎంజీకేఎల్ఐఎస్) పరిధిలోని ఆయకట్టుకు ప్రస్తుతం సాగునీటిని విడుదల చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.జిల్లా సాగునీటి శాఖ ప్రధాన ఇంజనీర్ సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...., కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 4.51 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని వినియోగించేలా ప్రణాళిక రూపొందించబడిందని తెలిపారు. ఈ పథకంలో రేగుమాన్‌గడ్డ, జొన్నలబొగుడ, గుడిపల్లిగట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మూడు ఎత్తిపోతల దశల ద్వారా నీటిని ఎత్తిపోసి ఆయకట్టుకు సాగునీరు గతంలో అందించే వారని వివరించారు.అయితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా శ్రీశైలం జలాశయానికి గణనీయమైన వరద ప్రవాహాలు రాకపోవడంతో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో మొత్తం స్థూల నీటి నిల్వ 41.45 టీఎంసీలు ఉన్నప్పటికీ, అందులో 30 టీఎంసీలు డెడ్ స్టోరేజ్ కావడంతో వాస్తవంగా వినియోగించదగిన జీవ జల నిల్వ కేవలం 11.45 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉందని ,ఇదిలా ఉండగా, మిషన్ భగీరథ ద్వారా జిల్లాతో మహబూబ్నగర్ జిల్లా పాటు సంబంధిత ప్రాంతాలకు తాగునీటి సరఫరా కోసం ప్రతి సంవత్సరం 7.12 టీఎంసీల నీటిని కేటాయించడం జరుగుతుందని, ఇప్పటికే జూన్ 1 నుంచి జూలై 18 వరకు 1.363 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం వినియోగించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించడం ప్రభుత్వ బాధ్యత కాబట్టి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ఆ అవసరాలకే వినియోగించాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు.కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని ఎల్లూరు, గుడిపల్లిగట్టు, జొన్నలబొగుడ, సింగోటం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లలో ప్రస్తుతం కలిపి కేవలం 2.23 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో సాగునీటి విడుదల చేస్తే భవిష్యత్తులో తాగునీటి అవసరాలు కూడా సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని,ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి కొత్తగా వరద జలాలు వచ్చే వరకు ఎంజీకేఎల్ఐఎస్ ఆయకట్టుకు సాగునీటి విడుదల సాధ్యం కాదని స్పష్టం చేసిన కలెక్టర్, భవిష్యత్తులో వర్షపాతం పెరిగి జలాశయంలో నీటి నిల్వలు మెరుగుపడితే పరిస్థితిని సమీక్షించి ప్రభుత్వ నిర్ణయం మేరకు సాగునీటి విడుదలపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేస్తాం:కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందిస్తామన్న కోమటిరెడ్డి

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని వ్యాఖ్య

## పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్న మంత్రి

తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు అనేవే లేకుండా చేస్తామని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత పక్కా ఇల్లు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని ఆయన కొనియాడారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో రూ.184.15 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పరిగి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు కీలక వివరాలను వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు లేని పేద ప్రజలు సొంతంగా పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. త్వరలోనే అర్హులైన మిగతా వారందరికీ ఇళ్లు ఇచ్చేందుకు రెండో విడత కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. వికారాబాద్ జిల్లాలో రోడ్ల నెట్‌వర్క్ బలోపేతం కోసం రూ.900 కోట్ల నిధులు మంజూరు చేయించామని, అందులో నుంచే పరిగి నియోజకవర్గానికి రూ.184.15 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రవాణా వ్యవస్థ మెరుగైతేనే పరిశ్రమలు వచ్చి స్థానిక యువతకు ఉపాధి పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి తీరుతామని మాట ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి... నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,


రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని వివరించారు.



# యువ సంగ్రామ సదస్సుకు పటాన్‌చెరు నుంచి భారీ ర్యాలీ

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు -- పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్



**పటాన్‌చెరు:** హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సరూర్‌నగర్‌కు తరలివెళ్లారు. నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ యువ సంగ్రామ సదస్సులో పటాన్‌చెరు నియోజకవర్గ యువత విశేషంగా పాల్గొని తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, శ్రీధర్ చారి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుల్తాన్‌పూర్ ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్-4 వద్ద గోర రోడ్డు ప్రమాదం

### అతివేగంతో అదుపుతప్పిన ఫార్చునర్ కారు డివైడర్‌ను ఢీకొని ధ్వంసం

**సంగారెడ్డి, జూలై :** సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్ ( ఓ ఆర్ ఆర్) ఎగ్జిట్-4 వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వెళ్తున్న ఫార్చునర్ కారు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డుమధ్యలోని డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు సమాచారం.ప్రాథమిక విచారణలో అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, క్షతగాత్రులు లేదా మృతుల వివరాలను అధికారులు ఇంకా అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.అతివేగం ప్రాణాలకు ప్రమాదమని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు.



# నన్ను అడ్డుకుంటే ఆమరణ దీక్షకు దిగుతా: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

## కాసేపట్లో బీఆర్ఎస్ పార్టీ యువ సంగ్రామ సదస్సు

## సబితా ఇంద్రారెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హౌస్ అరెస్ట్

## హైకోర్టు అనుమతులు ఉన్నా అడ్డుకుంటున్నారని ప్రవీణ్ కుమార్ మండిపాటు



తెలంగాణలో నిరుద్యోగుల సమస్యలపై, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల విఫలతపై గళమెత్తేందుకు బీఆర్ఎస్ చేపట్టిన 'యువ సంగ్రామ సదస్సు' తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. సరూర్ నగర్ స్టేడియంలో మరికాసేపట్లో ప్రారంభం కానున్న ఈ సదస్సుపై ప్రభుత్వం తొలుత ఆంక్షలు విధించింది. దీంతో, బీఆర్ఎస్ ఏకంగా హైకోర్టు మెట్లెక్కి మరీ న్యాయబద్ధంగా అనుమతి తెచ్చుకుంది. అయితే సభ ప్రారంభానికి ముందే పోలీసులు చర్యలు చేపట్టారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లను పోలీసులు వారి ఇళ్లలోనే హౌస్ అరెస్టు చేశారు.ఈ నిర్బంధంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన నివాసం నుండి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇవాళ ఉదయాన్నే పోలీసులు తనను అరెస్టు చేయడానికి ఇంటికి వచ్చారని ఆయన మండిపడ్డారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్న యువ సంగ్రామ సదస్సుకు తాను వెళ్లాల్సి ఉందని, దానికి హైకోర్టు అనుమతి కూడా ఉందని చెప్పినా పోలీసులు వినలేదన్నారు. తమకు పైనుంచి ఆదేశాలు ఉన్నాయని, మిమ్మల్ని ఎక్కడికీ పోనివ్వద్దని పోలీసులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానం పర్మిషన్ ఇచ్చినా కూడా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో కొనసాగుతున్న ఈ నిర్బంధకాండ నాడు ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని ప్రవీణ్ కుమార్ దుయ్యబట్టారు. ఒకవైపు ఇలాంటి అరాచకాలకు పాల్పడుతూనే, మరోవైపు సిగ్గు లేకుండా ప్రజా పాలన అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్దే హోంశాఖను పెట్టుకుని, మొదటి నుంచీ బీఆర్ఎస్ సభలకు ఆటంకాలు సృష్టిస్తూనే ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎలాంటి కుట్రలు చేసినా తాను పోలీసుల ఆంక్షలు దాటుకుని సదస్సుకు వెళ్లి తీరుతానని స్పష్టం చేశారు. ఒకవేళ తనను ఇంటి నుంచి కదలనివ్వకుండా బలవంతంగా అడ్డుకుంటే అక్కడికక్కడే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు.



# ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని దర్శించుకున్న సినీ హీరో మంచు విష్ణు

### జిల్లా అదనపు కలెక్టర్ మేంచు నాగేష్

**మెదక్, జూలై 18 :** మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా ప్రముఖ సినీ నటుడు మంచు విష్ణు శనివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించగా, అమ్మవారి ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన మంచు విష్ణుకు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆలయ చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, ప్రకృతి సౌందర్యం, ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు పరిసర ప్రాంతాల ప్రత్యేకతలను వివరించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే చర్యలపై మంచు విష్ణు ఆసక్తి వ్యక్తం చేశారు. ఆలయాన్ని సందర్శించిన భక్తులు ఆయనతో కలిసి ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా న్యాయస్థానాలలో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్

### రాజీయే రాజమార్గం న్యాయమూర్తి బి. సౌజన్య

### జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి జిల్లా



**సంగారెడ్డి జిల్లా, జులై18:** జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ,జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బ్యాంకు రుణాలకు సంబంధిం చిన కేసులు, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881 (చెక్ బౌన్స్) కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో బ్యాంకు అధికారులు, వివిధ ఆర్థిక సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు కేసుల కు సంబంధించిన కక్షిదారులు పాల్గొని పరస్పర చర్చల ద్వారా అనేక కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి బి. సౌజన్య, జిల్లా కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డి జిల్లా వీరు మాట్లాడుతూ..... రాజీ రాజమార్గమని, ఇరు పక్షాల అంగీకారంతో కేసులు త్వరితగతిన పరిష్కారమవడం ద్వారా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు కోర్టులపై పెండింగ్ కేసుల భారం కూడా తగ్గిందని న్యాయమూర్తులు ఈ సందర్భంగా తెలిపారు.ప్రత్యేకంగా బ్యాంకు రుణ బకాయిలకు సంబంధించిన వివాదాలు, చెక్ బౌన్స్ (ఎన్ఐ యాక్ట్ సెక్షన్ 138) కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేందుకు ఈ లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇచ్చే అవార్డుకు సివిల్ కోర్టు డిక్రీతో సమానమైన చట్టబద్ధత ఉంటుందని, రాజీకి అవకాశం ఉన్న కేసుల కక్షి దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ అధికార సంస్థ న్యాయమూర్తులు మాట్లాడుతూ, ప్రజలు తమ వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం ద్వారా దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియను నివారించి, త్వరితగతిన న్యాయం పొందవచ్చని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా పరిష్కారం అయిన కేసుల వివరాలు

# యువ సంగ్రామ సదస్సుకు జిన్నారం నుంచి భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**జిన్నారం మున్సిపల్, జులై 18 :** హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు జిన్నారం మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత భారీ ఎత్తున బయలుదేరారు.పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి పిలుపు మేరకు జిన్నారం మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు ముందుగా జీఎంఆర్ కన్వెన్షన్‌కు చేరుకుని, అక్కడి నుంచి భారీ ర్యాలీగా సరూర్‌నగర్ స్టేడియానికి తరలారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉద్యమ నేత జిన్నారం జి.వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ...నిరుద్యోగ యువతకు అండగా నిలవడం, విద్యార్థులు మరియు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే యువ సంగ్రామ సదస్సు ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. యువత సమస్యలపై పార్టీ చేపడుతున్న పోరాటానికి రాష్ట్రం నలుమూలల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, జిన్నారం గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బండి శ్రీకాంత్ గౌడ్, మంద రమేష్, ఏర్పుల లింగం, నీలం మోహన్, చిట్కుల వెంకటేష్, తోట నర్సింగరావు, గోకరి శ్రీధర్ గౌడ్, ఇర్ఫాన్, కంది నర్సింగరావు, ఈజీగా ని మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని యువ సంగ్రామ సదస్సుకు ఉత్సాహంగా బయలుదేరారు.



# చేనేత సమస్యల పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**సశీస్థాన్ నారాయణపురం:** ఇటీవల జరిగిన చేనేత సహకార సంఘం ఎన్నికలలో నారాయణపురం చేనేత సహకార సంఘం అధ్యక్షునిగా గెలుపొంది బాధ్యతలు చేపట్టిన చిలుకూరి శ్రీనివాస్ శనివారం మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికులకు పేరుకుపోయిన సమస్యలను త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాజీ ఎంపీపీలు గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి బుజ్జి నాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరెంటుతు శ్రీను నాయక్ కాంగ్రెస్ నాయకులు దోనూరి జయపాల్ రెడ్డి మందుగుల బాలకృష్ణ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నర్సింహ రాచకొండ రమేష్ బాబు చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు పగిడిమర్రి విష్ణు కార్యదర్శి దోర్నాల అంజయ్య కోశాధికారి సంగిశెట్టి అనంత, డైరెక్టర్స్ మేకని యాదగిరి చేనేత నాయకులు చెరుపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం -- పోలీస్ అక్క

## విద్యార్థినుల్లో చట్టాలపై అవగాహన




**నల్గొండ :** జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళా పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అక్క అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, బాలికల భద్రతకు జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థినులు నిర్భయంగా తమ విద్యను కొనసాగించేలా భద్రతా వాతావరణం కల్పించడమే పోలీస్ అక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మహిళా పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆకతాయిల వేధింపులు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోకూడదనే అంశాలపై జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల లో అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు పాల్పడినా లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనా వెంటనే డయల్-100, షీ టీమ్స్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రత కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి సమస్య వచ్చినా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని విద్యార్థినులకు భరోసా కల్పించారు. అలాగే మహిళల రక్షణ కోసం అమలులో ఉన్న చట్టాలు, మహిళలకు కల్పించిన హక్కులు, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై కూడా వివరించారు. పోలీస్ అక్క కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# ప్రగతి నగర్‌లో కన్నులపండువగా శ్రీ జగన్నాథ రథయాత్ర

## పోటెత్తిన భక్తజనం




**నిజాంపేట్:** ప్రగతి నగర్‌లో శ్రీ జగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ పవిత్ర రథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని, జగన్నాథుని రథాన్ని లాగి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భజనలు, కీర్తనలు, నృత్యాలు మరియు ప్రసాద వితరణతో ప్రగతి నగర్ వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

**ఘనంగా ప్రారంభమైన రథోత్సవం**

సాయి కృష్ణ కాలనీ వేదికగా సాయంత్రం 5:30 గంటలకు ఈ రథయాత్ర ఘనంగా ప్రారంభమైంది. రంగురంగుల పుష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన దివ్య రథంపై కొలువైన జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రా దేవిలను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. "హరే కృష్ణ" నామస్మరణతో, భక్తిశ్రద్ధలతో భక్తులంతా రథాన్ని ముందుకు లాగారు.

**ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులు**

ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి నియోజకవర్గ ప్రముఖులతో పాటు వివిధ పార్టీల నాయకులు ప్రత్యేక అతిథులుగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. రథయాత్ర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షుడు కోలాన్ రాజశేఖర్ రెడ్డి, ప్రగతి నగర్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, బండారి లేఔట్ అధ్యక్షుడు వాసు వరగాని, నాయకుడు మెడ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి, ప్రగతి నగర్ నాయకులు వద్లకొండ సందీప్, బొట్ల తిరుపతి, శరత్ రెడ్డి, హరీష్, శివ రామ కృష్ణ, స్థానిక మహిళలు, భక్తులు మరియు కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొని, యాత్ర పొడవునా స్వామివారికి హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. రథయాత్ర విజయవంతం కావడానికి సహకరించిన భక్తులందరికీ మరియు నిర్వాహకులకు ఆలయ కమిటీ ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్






**ఇబ్రహీంపట్నం జులై 18 :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంత్రి సందర్శించి పాఠశాలలోని విద్యా, క్రీడా, మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై ప్లేగ్రౌండ్‌లో కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ పాఠశాలను చూసి సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక విద్యా వాతావరణం, డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, విశాలమైన క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తమ చిన్నతనంలో ఇలాంటి సౌకర్యాలు లేకపోయినా కష్టపడి చదివి ఎదిగామని, ప్రస్తుతం విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని, తల్లిదండ్రుల ఆశలు, త్యాగాలను గుర్తుంచుకోవాలని, ఓటమిని చూసి నిరాశ చెందకుండా నిరంతర సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో ఏర్పడే స్నేహాలు జీవితాంతం నిలుస్తాయని, పరస్పర గౌరవం, సహకారం, ముఖ్యంగా బాలికలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విజయం అనేది ఒక్కరోజులో రాదని, ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత కూడా వినయాన్ని కోల్పోకుండా నిరాడంబరంగా ఉండటమే నిజమైన గొప్పతనమని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుంచి భవిష్యత్తులో వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, పరిపాలనా అధికారులు తయారై రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేస్తూ డైట్ ఛార్జీల పెంపు, విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం ద్వారా ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో నాణ్యమైన విద్యను అందించేలా ఆధునిక మౌలిక వసతులతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కృతజ్ఞతాభావంతో చదువుకోవాలని సూచించారు. విజయం అంటే కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదని, ఎంచుకున్న ప్రతి రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో శ్రమించాలని చెప్పారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నిరంతర కృషితో ప్రతి విద్యార్థి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, మంచాల్ తహశీల్దార్, ఆరుట్ల సర్పంచ్ శోభారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు ప్రతి ఓటరికి సరైన నమోదు

## ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమైన పునాది

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, జూలై 18:** "ప్రతి అర్హుడికి ఓటు హక్కు -- ప్రతి ఓటరికి సరైన నమోదు" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని స్థానిక మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమైన పునాది అని అన్నారు. ఓటరు జాబితా కచ్చితత్వం, పారదర్శకత, సమగ్రతను మరింత బలోపేతం చేయడంలో ఎస్ఐఆర్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు మాత్రమే కాకుండా ప్రతి అర్హత కలిగిన పౌరుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలు, కొత్త నమోదు, చిరునామా మార్పులు వంటి వివరాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. "సరైన ఓటరు జాబితా రూపొందడం అంటే ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా భావించి తమ వంతు సహకారం అందించాలి" అని ఆయన పేర్కొన్నారు. అలాగే కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారు, పరిసర ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించి, వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ్ రెడ్డి, నాయకులు యాదగిరి గౌడ్, అశోక్ గౌడ్, అభిషేక్ గౌడ్, కట్ల శేఖర్ రెడ్డి, యలమంచి ఉదయ్ కిరణ్, మానేపల్లి సాంబశివరావు, దార్గుపల్లి ప్రభాకర్, కమ్మినేని వాసు తదితరులు పాల్గొన్నారు. అలాగే డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కాలనీవాసులు, టీం పట్వారి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ గా ఆంజనేయులు




**మిర్యాలగూడ, జూలై 18:** మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ గా మేడబోయిన ఆంజనేయులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. వీఆర్ లో ఉన్న ఆంజనేయులు యాదవ్ బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకి అధికారులు, సిబ్బంది సహకారంతో తనవంతు కృషి చేస్తానన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.




# తుర్కపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

**తుర్కపల్లి ,జూలై 18:** తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం హెచ్ అండ్ హెచ్ సంస్థ వారు స్పోర్ట్స్ డ్రెస్సును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కృష్ణారావు ,చిత్రలేఖ లు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోముల వెంకటేశం ,సంస్థ ప్రతినిధులు సతీష్, ఆరాధన, తరుణ్, మాధవి, శివ, వీరభద్ర రావు, కృష్ణకుమారి, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు రాధిక, మీనా దేవి, రమేష్, రజియా సుల్తానా, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ భాగ్యలక్ష్మి, అనూష ,విద్యార్థులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో కనీసం 50 శాతం ఫీజు రాయితీ: జిల్లా విద్యాశాఖ అధికారి



**నల్లగొండ, :** జిల్లాలోని ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 2026--27 విద్యా సంవత్సరానికి కనీసం 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ పి. శశీందర్ రావు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే--143 నల్లగొండ జిల్లా శాఖ సమర్పించిన వినతిపత్రం, జిల్లా కలెక్టర్ ఆమోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాలు వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు సాధ్యమైనంత మేరకు, అయితే 50 శాతానికి తగ్గకుండా ఫీజు రాయితీ కల్పించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ ఆదేశాలను 2026--27 విద్యా సంవత్సరానికి తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు. పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టులు జయశంకర్ గౌడ్, రవిశంకర్, వెంకట మధు, శివ తదితరులు పాల్గొన్నారు



# వేడుకకు చిరునామా ఆల్ఫా: ఆలియా భట్

"ఆల్ఫా' పరంగా నాకు బాగా నచ్చిన విషయం ఈ మూవీ స్టోరీ ఇద్దరు కథానాయికల చుట్టూ తిరగడం. ఇలాంటి స్క్రిప్ట్‌లు చాలా అరుదుగా వస్తాయి. అందుకే 'ఆల్ఫా' జర్నీలో భాగం కావడం సంతోషాన్నిచ్చింది. వేడుకకు ఓ చిరునామాలా ఈ సినిమా నిలుస్తుంది" అని ఆలియా భట్ పేర్కొన్నారు. ఆలియా భట్, శార్వరి లీడ్ రోల్స్‌లో యశ్ రాజ్ ఫిలింస్ నిర్మించిన చిత్రం 'ఆల్ఫా'. ఈ సంస్థ నుంచి స్పై సినిమాలు చాలా వచ్చాయి. కానీ అవి హీరో ఓరియంటెడ్ సినిమాలు. ఈ సంస్థలో స్పై యూనివర్స్‌లో రూపొందిన తొలి మహిళా ప్రధాన చిత్రం 'ఆల్ఫా'. ఈ సినిమాలో పవర్‌ఫుల్ స్పై ఏజెంట్లుగా నటించారు ఆలియా, శార్వరి. శివ్ రావైల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 3న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఆలియా భట్ మాట్లాడుతూ-- "ఇప్పటివరకూ నేను చేసిన సినిమాల్లో చాలా ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేసినవాటిలో 'ఆల్ఫా' ఒకటి. ప్రతి రోజూ చాలా ఆసక్తిగా షూటింగ్‌కి వెళ్లేదాన్ని. యాక్షన్ నేపథ్యంలో సాగే 'ఆల్ఫా' నాకు సరికొత్త అనుభూతినిచ్చింది" అని చెప్పారు.

# ఓ ఉపాధ్యాయుడి కథ 'సూపర్ సుబ్బు'

సందీప్‌కిషన్, మిథిలా పాల్కర్ జంటగా నటిస్తున్న కామెడీ వెబ్‌సిరీస్ 'సూపర్ సుబ్బు' ట్రైలర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సిరీస్ జూలై 2 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇందులో సందీప్‌కిషన్ సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు అనే ఉపాధ్యాయుడి పాత్రలో కనిపించనున్నారు. మాకిపూర్ అనే గ్రామానికి టీచర్‌గా వెళ్లిన అతనికి అక్కడ ఎదురైన పరిస్థితులు, జీవితాన్ని మార్చే సంఘటనల నేపథ్యంలో ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. ఈ సిరీస్‌లో సాధారణ ప్రజలు మాట్లాడటానికి సంకోచించే ఓ సీరియస్ అంశాన్ని హాస్యం, భావోద్వేగాలు మేళవించి చెప్పే ప్రయత్నం చేశామని, సమస్యను పరిష్కరించాలనుకొని తానే ఇబ్బందుల్లో చిక్కుకునే ఉపాధ్యాయుడిగా తన పాత్ర ఆద్యంతం వినోదభరితంగా సాగుతుందని సందీప్‌కిషన్ తెలిపారు. హాస్యంతో పాటు మానవ సంబంధాల ఆవశ్యకతను చర్చించే సినిమా ఇదని కథానాయిక మిథిలా పాల్కర్ పేర్కొన్నది. ఈ సిరీస్‌లో బ్రహ్మానందం, గెటప్ శ్రీను, మానస చౌదరి తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు.వీశీజఅవం




# దక్షిణాదిలో ఆ స్వేచ్ఛ లేదు!

దక్షిణాది సినీరంగంపై అగ్ర కథానాయిక తమన్నా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దక్షిణాది సినిమాల్లో పురుషాధిక్యత ఎక్కువగా కనిపిస్తుందని, కథానాయికల్ని గ్లామరస్‌గా చూపించడానికే అధిక ప్రాధాన్యతనిస్తారని తమన్నా వ్యాఖ్యానించింది. 'హిందీ చిత్రసీమలో రెండు రకాల నటులుంటారు. కొందరు అభినయప్రధాన పాత్రల్ని ఎంచుకొని కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటారు. మరికొందరేమో కేవలం గ్లామర్‌కే పరిమితమవుతారు. బాలీవుడ్‌లో ఈ రెండింటిలో ఏదో ఒకటి ఎంచుకునే స్వేచ్ఛ ఉంది. కానీ దక్షిణాదిలో మాత్రం నటన, గ్లామర్‌ను బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది' అని తమన్నా పేర్కొన్నది. ఆమె మాటలపై దక్షిణాది అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తెలుగు, తమిళం ద్వారానే స్టార్‌డమ్‌ను సంపాదించుకొని విశ్వాసం లేకుండా ఇలాంటి మాటలు మాట్లాడటం తగదని నెటిజన్లు సోషల్‌మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు.





# వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ

ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాడు. 'బాహుబలి' తర్వాత ఆయన క్రేజ్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించగా, ప్రతి సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. అయితే ఈ ఏడాది విడుదలైన 'రాజా సాబ్' సినిమా మాత్రం అభిమానులు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. ఇదిలా ఉంటే, దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ'పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 చివర్లో విడుదల చేయాలని భావించినప్పటికీ, ప్రస్తుతం ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం 'ఫౌజీ' 2027లో విడుదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. అయితే ఇదే ఇప్పుడు ప్రభాస్ అభిమానులకు మరింత ఆనందాన్ని కలిగిస్తోంది. ఎందుకంటే 2027లో ప్రభాస్ నుంచి ఏకంగా మూడు భారీ ప్రాజెక్టులు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందులో మొదటిగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' ఉంది. ఈ చిత్రంలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. మరోవైపు 'బాహుబలి' ప్రపంచాన్ని మరోసారి తెరపైకి తీసుకొచ్చే యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' కూడా 2027లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. 'బాహుబలి' ఫ్రాంచైజీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో 'ఫౌజీ' కూడా అదే ఏడాదిలో విడుదలైతే, ప్రభాస్ అభిమానులకు ఒకే ఏడాదిలో మూడు భారీ ట్రీట్స్ లభించినట్లవుతుంది. దీంతో 2027ను ఇప్పటికే అభిమానులు 'ప్రభాస్ నామ సంవత్సరం'గా అభివర్ణిస్తున్నారు. భిన్నమైన కథలు, భారీ స్థాయి నిర్మాణ విలువలు, పాన్ ఇండియా మార్కెట్‌లో ప్రభాస్‌కు ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా 'స్పిరిట్', 'ఫౌజీ', 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' చిత్రాలు ఒకే ఏడాదిలో విడుదలైతే భారతీయ సినీ పరిశ్రమలోనే అరుదైన రికార్డులు నమోదయ్యే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు అభిమానుల దృష్టి మొత్తం ఈ ప్రాజెక్ట్‌ల అధికారిక విడుదల తేదీలపైనే ఉంది.

# ఆదర్శకుటుంబం ఆలస్యం అవుతోందా?




విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న క్రేజీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47. సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు ఇటీవల వార్తలు వినిపించాయి. కానీ పరిస్థితులు చూస్తుంటే అందుకు అనుగుణంగా లేవు అనే టాక్ వినిపిస్తోంది. ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఈ సినిమా విడుదలపై ఒక షాకింగ్ గాసిప్ గట్టిగా వినిపిస్తోంది. ఈ మోస్ట్ అవేటెడ్ మూవీ అనుకున్న సమయానికి రావడం లేదని వాయిదా పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని టాక్ నడుస్తోంది. ఈ సినిమా షూటింగ్ లో కొన్ని అవాంతరాలు ఎదురయ్యాయని, కొన్ని సీన్స్ రీ షూట్ చేస్తున్నారని అక్టోబర్ 2లు షూటింగ్ ఫినిష్ అయ్యే అవకాశం లేదని టాక్. ఒకవేళ ఈ అక్టోబర్ లాంగ్ వీకెండ్ డేట్‌ను గనుక మేకర్స్ మిస్ చేసుకుంటే.. ఆ తర్వాత ఈ ఏడాదిలో సరైన విండో దొరకడం కష్టమేనని ఇండస్ట్రీ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే జరిగితే, 'ఎకె 47' చిత్రాన్ని ఏకంగా 2027 సమ్మర్ సీజన్‌కు మాత్రమే పోస్ట్‌పోన్ చేసే అవకాశాలు ఉన్నట్లు గట్టిగా ప్రచారం సాగుతోంది. అయితే ఈ గాసిప్స్ పై ప్రొడక్షన్ హౌస్ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు అలాగే ఖండించలేదు. దీంతో వెంకీ ఫ్యాన్స్ కాస్త కంగారు పడుతున్నారు. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్ అనుకున్న సమయానికే వస్తుందా లేదా లాంగ్ డిలే అవుతుందా అనేది తెలియాలంటే మేకర్స్ క్లారిటీ ఇచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# సెప్టెంబర్‌లో రానున్న సర్దార్-2

నీళ్ల మాఫియా గురించి చర్చిస్తూ సందేశాత్మక కథాంశంతో గూఢచారి థ్రిల్లర్‌గా రూపొందిన 'సర్దార్' చిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమాకు సీక్వెల్‌గా తెరకెక్కిన 'సర్దార్-2' సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. కార్తి కథానాయకుడిగా పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని రూపొందించారు. బుధవారం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ చిత్రబృందం కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సీక్వెల్‌లో అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ గురించి చర్చించబోతున్నట్లు తెలిసింది. గూఢచారి వ్యవస్థ చుట్టూ అల్లుకున్న ఈ కథలో దేశభక్తి, సామాజిక సందేశం ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. మాళవిక మోహనన్, ఎస్‌జే సూర్య, ఆషికా రంగనాథ్, యోగిబాబు, రజిషా విజయన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సామ్ సీఎస్, నిర్మాతలు: ఎస్.లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సక్సేనా, దర్శకత్వం: పీఎస్ మిత్రన్.






# ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై 50% సబ్సిడీ!

ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి.. పెట్రోల్, డీజిల్ వాహనాల వల్ల పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించదానికి గోవా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీ కొనుగోలుపై 50 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. లైసెన్స్ పొందిన బైక్ టాక్సీ డ్రైవర్లు, ఆటోరిక్షా డ్రైవర్లు ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తే 50 శాతం వరకు సబ్సిడీ ఇవ్వాలని గోవా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో చర్చ జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో పెట్రోల్‌తో నడిచే వాహనాలను ఉపయోగిస్తున్న డ్రైవర్లు.. ఎలక్ట్రిక్ వాహనాలకు మారేలా ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. దీంతో 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇది డ్రైవర్లపైన కొంత వరకు ఆర్థిక భారం తగ్గిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు ప్రోత్సహించడం మాత్రమే కాకుండా.. కేంద్ర ప్రభుత్వ పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద గోవాలో 70 కొత్త ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఎలక్ట్రిక్ వాహనదారులకు ఛార్జింగ్ సౌకర్యం మరింత సులభంగా అందుబాటులోకి రానుంది. అంతేకాకుండా.. పరిశ్రమలు, వాణిజ్య సంస్థల్లో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, సోలార్ విద్యుత్, ఇతర స్వచ్ఛమైన ఇంధన సాంకేతికతలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. మరోవైపు.. దాదాపు పదేళ్లుగా సేవలందిస్తున్న గోవా ప్రభుత్వ రవాణా సంస్థ కదంబ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఖుజ)కు చెందిన పాత డీజిల్ బస్సులను సీఎన్‌జీ ఇంజిన్లతో మార్చే ప్రణాళిక కూడా సిద్ధమవుతోంది. దీని వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థ మరింత పర్యావరణహితంగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## టిక్‌టాక్‌కు గ్రీన్ సిగ్నెల్.. మళ్లీ రీఎంట్రీ!




భద్రతా పరమైన కారణాల వల్ల ఒకప్పుడు నిషేధానికి గురైన టిక్‌టాక్ యాప్‌ను ఫెడరల్ ఉద్యోగులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అమెరికా న్యాయ శాఖ తెలిపింది. అయితే ఈ అనుమతి ఆయా ప్రభుత్వ సంస్థల నిబంధనలకు లోబడి ఉంటుంది. టిక్‌టాక్ అనేది చైనాకు చెందిన యాప్ కావడంతో అమెరికా ప్రభుత్వం చాలా కాలంగా వినియోగదారుల డేటా భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కారణంగానే 2022లో ప్రభుత్వ ఉద్యోగులు ఉపయోగించే ఫోన్లు.. కంప్యూటర్లలో టిక్‌టాక్ వాడకాన్ని పూర్తిగా నీచేధించడం జరిగింది. అయితే.. ఇప్పుడు పరిస్థితులు మారాయి. టిక్‌టాక్ అమెరికా కార్యకలాపాలు, వినియోగదారుల డేటా భద్రత విషయంలో కొత్త ఒప్పందం కుదిరింది.బైట్‌డాన్స్ అమెరికా వినియోగదారుల డేటా, యాప్ నిర్వహణపై నియంత్రణను టిక్‌టాక్ యూఎస్డీఎస్ అనే జాయింట్ వెంచర్‌కు అప్పగించింది. దీంతో అమెరికా న్యాయశాఖ ప్రస్తుతం ఉన్న టిక్‌టాక్ వెర్షన్ వల్ల పెద్దగా భద్రతా ప్రమాదం లేదని అభిప్రాయపడింది. కాబట్టి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అనుమతిచ్చింది.అమెరికాలో టిక్‌టాక్‌కు భారీ స్థాయిలో ఆదరణ ఉంది. దాదాపు 20 కోట్ల మంది అమెరికన్లు ఈ యాప్‌ను ఉపయోగిస్తున్నట్లు సమాచారం. అందుకే టిక్‌టాక్‌పై తీసుకునే ప్రతి నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని కలిగిస్తోంది. మొత్తం మీద టిక్‌టాక్ మళ్లీ వచ్చేసిందన్నమాట.

## పెరిగిన బంగారం.. తగ్గిన వెండి

దేశంలో బంగారం ధరలు పెరుగుతూ, తగ్గుతూ ముందుకు దూసుకెళు న్నాయి. మొత్తం మీద వారం రోజుల్లో తులం గోల్డ్ రేటు గరిష్టంగా రూ.1,43,290 వద్దకు చేరింది. ఈ కథనంలో ఏడు రోజుల్లో పసిడి ధరల్లో జరిగిన మార్పులు ఏమిటి?, ప్రస్తుత ధరలు ఎలా ఉన్నాయనే వివరాలు వివరంగా తెలుసుకుందాం. జులై 12న హైదరాబాద్, విజవాడలలో రూ.రూ.1,44,330 వద్ద ఉన్న 24 క్యారెట్ల తులం బంగారం రేటు జులై 18 నాటికి రూ.1,43,290 వద్దకు చేరింది. అంటే ఏడురోజుల్లో రూ.1040 పెరిగిందన్నమాట. 22 క్యారెట్ల రేటు 1,32,300 రూపాయల నుంచి రూ.1,31,350 వద్దకు (రూ. 950 పెరిగింది) చేరింది. ఢిల్లీలో కూడా బంగారం ధరల్లో భారీ మార్పులు జరిగాయి. ఇక్కడ వారం రోజుల్లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,44,480 నుంచి 1,43,440 రూపాయల వద్దకు చేరింది. 22 క్యారెట్ల రేటు రూ.1,32,450 నుంచి రూ.1,31,450 వద్దకు చేరింది. దీన్నిబట్టి చూస్తే ఏడురోజుల్లో గోల్డ్ రేటులో ఎంత మార్పు జరిగిందో స్పష్టమవుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,45,090 నుంచి రూ.1,43,290 వద్దకు చేరింది. 22 క్యారెట్ల రేటు రూ.1,33,000 నుంచి 1,31,350 రూపాయలకు చేరింది. అంటే ఏడూ రోజుల్లో పసిడి ధరలు వరుసగా రూ.1800, రూ.1650 పెరిగింది.

# దశాబ్దాల చరిత్ర.. 2026 ఇన్నోవా క్రిస్టా లాంచ్!




భారతీయ ఆటోమొబైల్ మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన ఎమ్‌పీవీలలో ఒకటైన 'టయోటా ఇన్నోవా క్రిస్టా' కొత్త హంగులతో లాంచ్ అయింది. ఈ 2026 మోడల్ ప్రారంభ ధర రూ.19.72 లక్షలు (ఎక్స్ షోరూమ్). రెండు దశాబ్దాలకు పైగా భారతీయ కుటుంబాల విశ్వాసాన్ని గెలుచుకున్న ఇన్నోవా క్రిస్టా, ఈసారి కొన్ని డిజైన్ మార్పులు, కొత్త ఫీచర్లు, మెరుగైన ఇంటీరియర్‌తో మరింత ఆకర్షణీయంగా మారింది. ఈ కారు ముందు భాగంలో కొత్త గ్రిల్ మరింత బోల్డ్ అండ్ ప్రీమియం లుక్‌ను అందిస్తుంది. అలాగే ముందు.. వెనుక బంపర్ గార్నిష్‌లు కూడా అప్డేట్ అయ్యాయి. సిల్హౌట్ యథాతథంగా ఉన్నప్పటికీ డిజైన్ ఎలిమెంట్స్ అన్నీ చాలా ఆకట్టుకుంటాయి. క్యాబిన్‌లో కూడా పలు మార్పులు జరిగాయి. డ్యూయల్ టోన్ లెదర్ సీటు, గ్రేస్ కాపర్ ఫినిష్ ట్రిమ్స్, వుడ్ ప్యాటర్న్ ఇన్‌సర్ట్‌లతో డ్యాష్‌బోర్డ్, డోర్ ప్యానెల్స్ మరింత విలాసవంతంగా కనిపిస్తున్నాయి. వైర్‌లెస్ స్మార్ట్‌ఫోన్ ఛార్జర్, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్ వంటివి ఎంపిక చేసిన వేరియంట్లలో లభిస్తాయి. ఇతర ముఖ్యమైన ఫీచర్లలో టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 7 ఎయిర్‌బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, బ్రేక్ అసిస్ట్, వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్ వంటివి ఉన్నాయి. కొత్త ఇన్నోవా క్రిస్టాలో కూడా సాధారణ ఇన్నోవాలోని అదే 2.4 లీటర్ డీజిల్ ఇంజిన్ ఉంటుంది. ఈ ఇంజిన్ 148 బీహెచ్‌పీ పవర్, 343 ఎన్‌ఎం టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది 5 స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ ఆప్షన్ పొందుతుంది. ఈ ఇంజిన్ లీటరుకు 15 కిమీ మైలేజ్ ఇస్తుందని తెలుస్తోంది.

## టాప్‌లో ఇన్ఫోసిస్ బాస్.. విప్రో సీఈఓ వేతనం ఎంతంటే?



భారతదేశంలోని ప్రముఖ ఐటీ సేవల సంస్థల సీఈఓల వేతనాల విషయంలో FY26 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇన్ఫోసిస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సలీల్ పరేఖ్ అగ్రస్థానంలో నిలిచారు. ఆయనకు మొత్తం రూ. 82.6 కోట్ల పారితోషికం లభించింది. దేశంలోని ప్రముఖ ఐటీ కంపెనీల సీఈఓలలో ఇది అత్యధిక వేతనం కావడం విశేషం. కాగా విప్రో సీఈఓ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ 'శ్రీనివాస్ పల్లియా' పారితోషికం తగ్గినప్పటికీ రెండవ స్థానంలో నిలిచారు. బుధవారం విడుదల చేసిన విప్రో వార్షిక నివేదిక ప్రకారం, FY26లో పల్లియా పరిహారం రూ. 49.6 కోట్లుగా ఉంది. ఇది గత ఏడాది రూ. 53.6 కోట్ల కన్నా 7.4% తక్కువ. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఆజూ) సీఈఓ కే. కృతివాసన్ ఈ సంవత్సరంలో రూ. 28 కోట్లు అందుకున్నారు. ఇప్పటివరకు తమ పరిహార వివరాలను వెల్లడించిన దేశంలోని ప్రముఖ ఐటీ సేవల సంస్థల అధిపతులలో ఆయన అత్యల్ప వేతనం పొందిన వ్యక్తిగా నిలిచారు. అయితే హెచ్సీఎల్ టెక్నాలజీస్ తన FY26 యాన్యువల్ రిపోర్టును ఇంకా విడుదల చేయలేదు. ఇన్ఫోసిస్ సీఈఓ సలిల్ పరేఖ్ వేతనంలో ప్రధాన భాగం షేర్ల ఆధారిత ప్రోత్సాహకాల నుంచే వచ్చింది. ఆయనకు రూ. 50.75 కోట్ల విలువైన రెస్ట్రిక్టెడ్ స్టాక్ యూనిట్స్ (=ాఖం), రూ. 23.35 కోట్ల స్టాక్ బేస్డ్ ఇన్సెంటివ్స్ లభించాయి. విప్రో వార్షిక నివేదిక ప్రకారం.. FY26లో శ్రీనివాస్ పల్లియా జీతం, ఇతర అలవెన్సులు రూ. 14.6 కోట్ల నుంచి రూ. 15.5 కోట్లకు పెరిగినప్పటికీ, వేరియబుల్ పే రూ. 14.5 కోట్ల నుంచి రూ. 9.9 కోట్లకు తగ్గడంతో మొత్తం వేతనం కొంత తగ్గింది. అదనంగా.. ఇతర విభాగాల కింద రూ. 23.3 కోట్లు, డిఫర్డ్ కాంపెన్సేషన్ బెనిఫిట్స్ రూపంలో సుమారు రూ. కోటి పొందారు. విప్రో సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషాద్ ప్రేమ్‌జీ వేతనం కూడా గణనీయంగా తగ్గింది. F25లో రూ. 13.8 కోట్లుగా ఉన్న ఆయన పారితోషికం FY26లో రూ. 7.3 కోట్లకు పడిపోయింది. అలాగే వేరియబుల్ పే రూ. 7 కోట్ల నుంచి రూ. 2.2 కోట్లకు తగ్గింది. విప్రో వార్షిక నివేదిక ప్రకారం.. శ్రీనివాస్ పల్లియా, రిషాద్ ప్రేమ్‌జీ ఇద్దరికీ కంపెనీ గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే పెరిగిన సమీకృత నికర లాభంపై 0.35 శాతం కమిషన్ పొందే హక్కు ఉంది. ఇది సంస్థ పనితీరు మెరుగుపడితే వారికి అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంది.




## దుమ్ము రేపిన మారుతీ, కియా

### మే నెల అమ్మకాల్లో కొత్త రికార్డులు

న్యూఢిల్లీ: ఇంధన ధరల పెరుగుదల సవాలుగా ఉన్నప్పటికీ, దేశవ్యాప్తంగా మే నెలలో వాహన విక్రయాలు జోరుగా కొనసాగాయి. మారుతీ సుజుకీ ఈ ఏడాది మే నెలలో ఏకంగా 1,93,535 యూనిట్ల అత్యుత్తమ నెలవారీ అమ్మకాలతో సరికొత్త రికార్డు సృష్టించింది. గతేడాది(2025) ఇదే నెలలో జరిగిన 1,38,690 యూనిట్ల విక్రయాలతో పోలిస్తే వృద్ధి 40 శాతం అధికంగా ఉంది. కియా ఇండియా భారత మార్కెట్లోకి ప్రవేశించిన తర్వాత మే నెలలో అత్యధిక విక్రయాలు సాధించి రికార్డు నెలకొల్పింది. గడిచిన నెల(మే)లో 23% వృద్ధితో 27,586 యూనిట్లను డీలర్లకు పంపిణీ చేసింది. ద్విచక్ర వాహన రంగంలో హెచ్ఎంఎస్ఐ, టీవీఎస్ మోటార్స్ భారీ అమ్మకాలతో తమ ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకున్నాయి. ఇదే జోష్‌ను కొనసాగిస్తూ వాణిజ్య వాహనాలు, ట్రాక్టర్ల విక్రయాలు కూడా మే నెలలో గణనీయమైన వృద్ధిని నమోదు చేశాయి. ధరల భారం కారణంగా చిన్న కార్ల కొనుగోళ్లు కొంత మందగించినా.. ప్రత్యామ్నాయంగా ఈవీ (ఎలక్ట్రిక్), సీఎన్‌జీ వాహనాలకు బుకింగ్‌లు గణనీయంగా పెరగడం విశేషం.

## కస్టమర్లకు దూరంగా బీమా కంపెనీలు

**ప్రాక్సిస్ నివేదిక**




దేశీయంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు, కస్టమర్లకు మధ్య ప్రత్యక్ష సంబంధాలు ఉండటం లేదని కన్సల్టింగ్ సంస్థ ప్రాక్సిస్ గ్లోబల్ అలయన్స్ ఒక నివేదికలో పేర్కొంది. దాదాపు 80 శాతం పాలసీల కొనుగోళ్లు బీమా కంపెనీల వెబ్‌సైట్ల ద్వారా కాకుండా మధ్యవర్తుల ద్వారానే జరుగుతున్నాయని తెలిపింది. ఫలితంగా కస్టమర్లను సమకూర్చుకోవడం కంటే ఏజెంట్లను అందిపుచ్చుకునేందుకే కంపెనీలు పోటీపడుతున్నాయని వివరించింది. అన్ని లావాదేవీలు మధ్యవర్తులద్వారానే జరుగుతుండటం వల్ల కస్టమర్లు కూడా వారికే ఎక్కువగా విశ్వసనీయంగా ఉంటున్నారని పేర్కొంది. ఫలితంగా కంపెనీలకి కస్టమర్లకు మధ్య ప్రత్యక్షంగా సంబంధాలు ఉండటం లేదని రిపోర్టు తెలిపింది. సాధారణంగా బీమా కంపెనీలకు పాలసీల విక్రయాలపై నష్టాలే తప్ప లాభం ఉండటం లేదని వివరించింది. అండర్‌రైటింగ్ రూపంలో వచ్చే నిధుల కంటే షేర్ మార్కెట్లలోనో, ప్రభుత్వ బాండ్లలోనో ఇన్వెస్ట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయాలతోనే కంపెనీలు మనుగడ సాగిస్తున్నట్లు ప్రాక్సిస్ తెలిపింది. దీర్ఘకాలికంగా నిలదొక్కుకోవాలంటే బీమా కంపెనీలు తమ పద్ధతులను మార్చుకోవాల్సి ఉంటుందని వివరించింది. ఏజెంట్లపై ఆధారపడటం తగ్గించి, నేరుగా కస్టమర్లకే పాలసీలను విక్రయించే పద్ధతిని పెంచుకోవాలని సూచించింది. కస్టమర్లు కూడా కంపెనీల నుంచే నేరుగా పాలసీలను కొనుగోలు చేసేందుకు సిద్ధంగానే ఉండొచ్చని, కాకపోతే కంపెనీలు తక్కువ ధరకు, సరళతరమైన పాలసీలను అందించాల్సి ఉంటుందని ప్రాక్సిస్ తెలిపింది. అలాగే క్లెయిమ్స్‌ను సత్వరం సెటిల్ చేయాల్సి ఉంటుందని పేర్కొంది. రాబోయే రోజుల్లో కొంగొత్త నిబంధనలు, బీమా సుగమ్‌లాంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల కస్టమర్లతో కంపెనీలు నేరుగా కనెక్ట్ అయ్యేందుకు అవకాశాలు పెరుగుతాయని వివరించింది. సొంతంగా కస్టమర్లను నిలుపుకోగలిగే కంపెనీలే భవిష్యత్తులో రాణించగలవని ప్రాక్సిస్ తెలిపింది.

# వైవిధ్యంతో కూడిన పెట్టుబడులు




ఈక్విటీల్లో చక్కని వైవిధ్యంతో ఇన్వెస్ట్ చేసుకోవాలని భావించే వారికి మల్టీ క్యాప్ ఫండ్స్ మంచి ఆప్షన్. పెట్టుబడులకు స్థిరత్వం కోసం లార్జ్‌క్యాప్, అధిక రాబడుల కోసం మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ మధ్య పెట్టుబడులను విస్తరించడం ద్వారా దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లకు మెరుగైన రాబడులను అందించేవే మల్టీక్యాప్ ఫండ్స్. ఇన్వెస్టర్లు తమ అంతటగా లార్జ్‌క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ విభాగాల్లో మెరుగైన పథకాలను ఎంపిక చేసుకుని ఇన్వెస్ట్ చేయడం కంటే మంచి మల్టీక్యాప్‌ను ఎంపిక చేసుకోవడమే చక్కని ఆప్షన్ అవుతుంది. కనీసం ఐదు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలానికి.. మధ్యస్థం నుంచి అధిక రిస్క్ తీసుకోగలిగితే ఇన్వెస్టర్లకు మల్టీ క్యాప్ ఫండ్స్ అనుకూలం.

**రాబడులు..**

ఈ పథకం 2023 జనవరి 30న ప్రారంభం కాగా, నాటి నుంచి ఏటా 23.4 శాతం చొప్పున రాబడిని (పాయింట్ టు పాయింట్) అందించింది. ఇదే కాలంలో మల్టీక్యాప్ ఫండ్స్ విభాగం సగటు వార్షిక రాబడి 18.3 శాతంగానే ఉంది. ఇది మెరుగైన పనితీరును తెలియజేస్తోంది. రోలింగ్ రాబడులు (వివిధ దశల్లో పెట్టుబడులు) సైతం మూడేళ్ల కాలంలో 23 శాతం చొప్పున ఉన్నాయి. మూడేళ్ల సిప్ పనితీరును గమనిస్తే ఏటా 12.8 శాతం చొప్పున రాబడి నమోదైంది. మార్కెట్లో ఎన్నో అనిశ్చితులు నెలకొన్నప్పటికీ గడిచిన ఏడాది కాల రాబడి 6.45 శాతంగా నమోదైంది.

**పెట్టుబడుల విధానం..**

మల్టీక్యాప్ ఫండ్స్ అన్నవి లార్జ్‌క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేస్తాయి. ఈ పథకంలో వైవిధ్యానికి ప్రాధాన్యం ఎక్కువ. ప్రస్తుతం ఈ పథకంలో 96 స్టాక్స్ ఉండడం దీన్నే సూచిస్తోంది. పోర్ట్‌ఫోలియోలోని టాప్--10 కంపెనీల్లో పెట్టుబడులు 23.19 శాతం మించలేదు. ఇది కూడా రిస్క్ వైవిధ్యంలో భాగమే. సెబీ నిబంధనల ప్రకారం అయితే మల్టీక్యాప్ ఫండ్స్ కనీసం 25 శాతాన్ని లార్జ్‌క్యాప్ కంపెనీల్లో, 25 శాతాన్ని మిడ్‌క్యాప్ కంపెనీల్లో, 25 శాతం స్మాల్‌క్యాప్ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. మిగిలిన 25 శాతం నిధులను మార్కెట్ పరిస్థితుల ఆధారంగా ఫండ్ మేనేజర్ తన విచక్షణ మేరకు ఎక్కడైనా ఇన్వెస్ట్ చేయొచ్చు. మార్కెట్ పరిస్థితులను బట్టి వివిధ రకాల స్టాక్స్ వేర్వేరు సమయాల్లో రాణిస్తాయి. ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటున్న తరుణంలో లార్జ్‌క్యాప్ కంటే మిడ్, స్మాల్ క్యాప్ కంపెనీలు బాగా రాణిస్తాయి. అదే మార్కెట్ పతనమవుతున్నప్పుడు లార్జ్‌క్యాప్‌లో నష్టాలు పరిమితంగా ఉంటాయి. మల్టీ క్యాప్ ఫండ్స్ వల్ల అన్ని కాలాల్లోనూ లాభపడే అవకాశం ఉంటుంది. ఈ పథకానికి వ్యాల్యూరీసెర్చ్ సంస్థ 5 స్టార్ రేటింగ్ ఇచ్చింది.




# కిక్ కురుక్షేత్రం..

## అర్జెంటీనాతో స్పెయిన్ ఢీ... అర్ధరాత్రి 12.30 నుంచి యునైట్ 8 స్పోర్ట్స్, జీ5లో లైవ్

**48 జట్లతో మొదలై.. 38 రోజులుగా యావత్ ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన 103 హోరాహోరీ పోరాటాల తర్వాత సాకర్ ప్రపంచకప్ కథ క్లైమాక్స్‌కు చేరింది. క్రీడా జగత్తులోనే అత్యుత్తమైన ఫుట్‌బాల్ సింహాసనాన్ని అధిరోహించే అత్యున్నత దేశం ఏదో తేల్చే మహా సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. ఒకవైపు మైదానంలో నిప్పులు చెరిగే అర్జెంటీనా ఆవేశం.. మరోవైపు ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసే స్పెయిన్ వ్యూహాత్మక ఆటకు మధ్య న్యూజెర్సీ గడ్డపై అభిమానులకు అల్టిమేట్ కిక్ ఇచ్చే 'ఫైనల్ వార్' జరగనుంది. 39 ఏండ్ల వయసులో మరోసారి విశ్వవిజేతగా నిలవాలని కసిగా ఉన్న లియోనెల్ మెస్సీ ఆఖరి ప్రయత్నం.. బాల్యంలో అతడి చేతుల్లోనే ఒదిగిపోయి నేడు అదే దిగ్గజానికే సవాల్ విసురుతున్న స్పెయిన్ నయా సంచలనం లామిన్ యమాల్ ప్రతిఘటన.. ఈ ఫైనల్ పోరులో ప్రధాన ఆకర్షణగా మారాయి. మైదానం వెలుపల గురుశిష్యులైన ఇరు జట్ల కోచ్‌ల వ్యూహ ప్రతివ్యూహాల నడుమ జరగబోయే ఈ సాకర్ కురుక్షేత్రంలో గెలిచి.. ప్రపంచ కిరీటాన్ని కైవసం చేసుకునే అజేయ శక్తి ఏదో మరికొద్ది గంటల్లో తేలనుంది!**

**న్యూయార్క్:** సాకర్ ప్రపంచంలోనే అత్యున్నత సమరానికి వేళయింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి న్యూజెర్సీలోని మెట్‌లైఫ్ స్టేడియం వేదికగా జరగబోయే ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా, యూరోపియన్ కింగ్ స్పెయిన్‌తో తలపడనుంది. మెస్సీ మ్యాజిక్‌తో వరుసగా రెండోసారి ట్రోఫీని ముద్దాడాలని అర్జెంటీనా పట్టుదలగా ఉంటే, 2010 తర్వాత తొలిసారి ఫైనల్ చేరిన స్పెయిన్ ఎలాగైనా విశ్వవిజేతగా నిలవాలని ఆశిస్తోంది.

### చరిత్ర ఏం చెబుతున్నది?

ప్రపంచకప్‌లో ఇరు జట్లు 1966లో ఒకేసారి తలపడగా.. అర్జెంటీనా 2-1తో గెలిచింది. అయితే మొత్తంగా ఆడిన 13 ఫ్రెండ్లీ మ్యాచ్‌ల్లో స్పెయిన్ 6, అర్జెంటీనా 5 మ్యాచ్‌ల్లో గెలిచాయి, రెండు డ్రా అయ్యాయి. 2018లో జరిగిన చివరి పోరులో స్పెయిన్ 6-1తో అర్జెంటీనాను చిత్తు చేసింది. ఫైనల్ మ్యాచ్ ప్రారంభానికి గంటన్నర ముందు వరల్డ్ స్టార్లతో కూడిన క్లోజింగ్ సెర్మనీ జరగనుంది. ప్రముఖ రాప్ స్టార్ పోస్ట్ మలోన్, రాబీ విలియమ్స్, ప్రముఖ స్ట్రీమర్ ఐషోస్పీడ అభిమానులను ఉర్రూతలూగించనున్నారు. ఫైనల్ చరిత్రలోనే తొలిసారిగా హాఫ్-టైమ్ షోను ప్రవేశపెడుతున్నారు. మ్యాచ్ విరామ సమయంలో ఫుట్‌బాల్, సంగీతం కలబోతగా సాగే ప్రదర్శనలో పాప్ సింగర్స్ జస్టిన్ బీబర్, మడోన్నా, షకీరాతో పాటు సౌత్ కొరియా మ్యూజిక్ సెన్సేషన్ బీటీఎస్ స్టేజ్‌పై సందడి చేయనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫిఫా ప్రెసిడెంట్ ఇన్‌ఫాంటినోతో కలిసి విజేతకు ట్రోఫీని అందజేస్తారు.

**మెస్సీ జోరు.. అర్జెంటీనా అద్భుతాలు**

డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన అర్జెంటీనా జట్టులో 2022 టైటిల్ గెలిచిన 17 మంది ఆటగాళ్లు ఉన్నారు. అయితే ఈ టోర్నీలో అర్జెంటీనా ప్రయాణం అంత సులువుగా సాగలేదు. గ్రూప్ దశను అలవోకగా దాటినప్పటికీ నాకౌట్‌లో ప్రతీ మ్యాచ్‌లో కఠిన సవాల్‌ను ఎదుర్కొంది. అరంగేట్రం జట్టు కాబో వెర్డెపై ఎక్స్‌ట్రా టైమ్‌లో నెగ్గిన మెస్సీసేన ఈజిప్ట్, స్విట్జర్లాండ్, ఇంగ్లండ్‌పై కష్టపడి గెలిచి ఫైనల్ చేరింది. అయితే తీవ్ర ఒత్తిడిలో, ఓటమి అంచున నిలిచిన సమయాల్లో ఏమాత్రం వెనక్కుతగ్గకపోవడం.. అఖరి క్షణాల్లో వరుస గోల్స్ చేయడం అర్జెంటీనా అతిపెద్ద బలంగా మారింది. 39 ఏండ్ల వయసులోనూ మెస్సీ తన అద్భుతమైన గోల్స్, అసిస్ట్‌లతో జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. టోర్నీలో ఇప్పటికే హ్యాట్రిక్ సహా 8 గోల్స్ కొట్టి కప్పుతో పాటు గోల్డెన్ బూట్ రేసులోనూ ముందున్నాడు. తన చివరి ప్రపంచకప్ మ్యాచ్‌ను ఒక అద్భుత విజయంతో ముగించాలని అతను పట్టుదలతో ఉన్నాడు. ఆఖరాటలో మెస్సీపై అర్జెంటీనా భారీ అంచనాలు పెట్టుకుంది. అతనికితోడు సెమీస్‌లో అద్భుత గోల్స్ కొట్టిన ఎంజో ఫెర్నాండెజ్, లూటరో మార్టినెజ్ ఫామ్‌లో ఉండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం.

**అజేయ శక్తి స్పెయిన్**

స్పెయిన్ ప్రస్తుతం ఓటమెరుగని పవర్‌హౌస్‌లా దూసుకెళ్తోంది. వరుసగా 37 మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచిన స్పెయిన్.. ఈ మ్యాచ్‌లో గెలిస్తే 2010 తర్వాత రెండో ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడమే కాకుండా, గతంలో 38 మ్యాచ్‌లతో ఇటలీ (2018-2021) నెలకొల్పిన అంతర్జాతీయ అజేయ రికార్డును బద్దలు కొడుతుంది. గ్రూప్ దశలో కాబో వెర్డెతో తొలి పోరును డ్రా చేసుకున్న తర్వాత రోడ్రి కెప్టెన్సీలోని స్పెయిన్ అసాధారణ ఆటతీరును చూపెడుతూ వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో ఏకపక్ష విజయాలు అందుకుంది. సెమీఫైనల్లో ఫ్రాన్స్‌ను ఉక్కిరిబిక్కిరి చేసిన రోడ్రిసేన ఒత్తిడిని చిరునవ్వుతో ఎదుర్కొంటూ ఫేవరెట్‌గా నిలిచింది. ఫ్యూయెంటె మార్గదర్శకత్వంలో ఆడుతున్న ఈ జట్టు బంతిని తమ ఆధీనంలో ఉంచుకుంటూ ప్రత్యర్థులకు కోలుకునే అవకాశం ఇవ్వడం లేదు. ఈ టోర్నీలో ఏడు మ్యాచ్‌ల్లో ఒక్క గోల్ కూడా ఇవ్వలేదంటే ఆ జట్టు డిఫెన్స్ ఎంత బలంగా ఉందో చెప్పొచ్చు. దాంతో అర్జెంటీనా ఫార్వర్డ్స్‌కు స్పెయిన్ డిఫెండర్లకు మధ్య రసవత్తర పోరు అభిమానులను అలరించడం పక్కా అనొచ్చు.

# కండ్లన్నీ రోహిత్‌పైనే!



నేడు భారత్, ఇంగ్లండ్ మూడో వన్డే.. మ. 3.30 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో

లండన్: ఫుట్‌బాల్ వరల్డ్‌కప్ ఫైనల్‌పై అందరి దృష్టి ఉండగా.. క్రికెట్ అభిమానుల ఫోకస్ మాత్రం మరో మ్యాచ్‌పై ఉంది. భారత్-ఇంగ్లండ్ మధ్య ఆదివారం లార్డ్స్ మైదానంలో జరిగే మూడో, చివరి వన్డేపై క్రికెట్ ప్రపంచం మొత్తం కళ్లు నిలిపింది. హిట్‌మ్యాన్ భవిష్యత్తుపై తీవ్ర ఊహాగానాలు వ్యక్తమవుతున్న తరుణంలో, ఈ మ్యాచ్ అతడికి అత్యంత కీలకంగా మారింది. రోహిత్‌కు ఇది చివరి అంతర్జాతీయ మ్యాచ్ కాదని బీసీసీఐ స్పష్టం చేసినప్పటికీ అతని ఆటతీరుపైనే అందరి దృష్టి ఉంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన 39 ఏండ్ల రోహిత్ తీవ్ర ఒత్తిడిలో ఉన్నాడు. దీంతో 2027 వన్డే ప్రపంచకప్ వరకు అతడు ఆడగలడా అనే చర్చ మొదలైంది.అయితే, లార్డ్స్ వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలించే అవకాశం ఉండటంతో రోహిత్ మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గత మ్యాచ్‌లో త్వరగానే ఔటైనప్పటికీ మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. మరో వెటరన్ విరాట్ కోహ్లీ వన్డే ఫార్మాట్‌లో తన జోరును కొనసాగిస్తున్నాడు. గత మ్యాచ్‌లో సెంచరీ దిశగా సాగిన కోహ్లీ, ఆర్చర్‌కి వికెట్ ఇచ్చుకోవడం.. ఆ తర్వాత మిడిలార్డర్ విఫలం కావడంతో భారత్ మ్యాచ్‌ను చేజార్చుకుంది. భారత బ్యాటర్లు ఇప్పటికీ షార్ట్ పిచ్ బంతులకు తడబడుతున్నట్లు స్పష్టమైంది. ఈ బలహీనతను సరిదిద్దుకుంటేనే జట్టు చివరి మ్యాచ్ గెలిచి సిరీస్ సొంతం చేసుకోగలదు.

# ఫైనల్లో సింధు



టోక్యో: భారత స్టార్ షట్లర్‌పీవీ సింధు జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో టోక్యో ఒలింపిక్స్ చాంపియన్, చైనా క్రీడాకారిణి చెన్ యూఫీ గాయం కారణంగా మ్యాచ్ మధ్యలోనే తప్పుకోవడంతో ఆమెకు ఫైనల్ బెర్త్ దక్కింది. మ్యాచ్ నిలిచిపోయే సమయానికి సింధు 21-19, 15-10తో ఆధిక్యంలో ఉంది. రెండో గేమ్‌లో చైనా ప్లేయర్ కాలి కండరాల గాయంతో బాధపడుతూ కోర్టును వీడాల్సి వచ్చింది. ఆదివారం జరిగే తుదిపోరులో జపాన్ స్టార్ షట్లర్ అకానె యమగూచితో సింధు తలపడనుంది.

# సంయుక్తకు మూడు స్వర్ణాలు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: తెలంగాణ సబ్ జూనియర్ స్విమ్మింగ్ చాంపియన్ రంగారెడ్డి జిల్లాకు చెందిన సంయుక్త కార్తికేయన్ మూడు స్వర్ణ పతకాలతో మెరిసింది. గచ్చిబౌలి స్టేడియంలో తొలి రోజు శనివారం జరిగిన పోటీల్లో సంయుక్త బాలికల 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్ (38.71 సెకండ్లు), 50 మీటర్ల ఫ్రీస్టైల్ (30.53సె), 100 మీటర్ల ఫ్రీస్టైల్ (1:07.09 ని) విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచింది.






# భారత పతాకధారులుగా మీరాబాయి, లవ్లీనా

న్యూఢిల్లీ: కామన్వెల్త్ గేమ్స్ ప్రారంభవేడుకల్లో భారత పతాకధారులుగా వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, బాక్సర్ లవ్లీనా బొర్గొహైన్ వ్యవహరిస్తారని భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) శనివారం ప్రకటించింది. గ్లాస్గో వేదికగా ఈనెల 23న జరిగే ప్రారంభోత్సవంలో భారత బృందాన్ని ఒలింపిక్ పతక విజేతలైన చాను, లవ్లీనా ముందుండి నడిపిస్తారని ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష తెలిపింది. క్రీడల్లో పాల్గొనే భారత జట్టు మొత్తానికి ఆమె శుభాకాంక్షలు తెలియజేసింది.

# ఫిఫా ప్రపంచకప్.. మూడో స్థానం ఇంగ్లండ్‌దే



ఫిఫా ప్రపంచకప్-2026 టోర్నీని ఇంగ్లండ్ విజయంతో ముగించింది. ఈ టోర్నీలో భాగంగా మయామి వేదికగా మూడో స్థానం కోసం జరిగిన ప్లే ఆఫ్ మ్యాచ్‌లో ఫ్రాన్స్‌పై 6-4 తేడాతో ఇంగ్లండ్ గెలుపొందింది. ఈ 'బ్రాంజ్ ఫైనల్' పోరు ఫస్ట్ హాఫ్‌లో ఇంగ్లండ్ ఆటగాళ్లు అదరగొట్టారు. మ్యాచ్ ప్రారంభమైన కేవలం 2 నిమిషాలకే కెప్టెన్ డెక్లాన్ రైస్ ఒక అద్భుతమైన లాంగ్-రేంజ్ గోల్‌తో ఖాతా తెరిచాడు. ఆ తర్వాత 18వ నిమిషంలో ఎజ్రీ కొన్సా గోల్‌గా మలిచి ఆధిక్యాన్ని 2-0కి పెంచాడు. అనంతరం బుకాయో సాకా వరుసగా రెండు గోల్స్‌ను సాధించి ఫస్ట్ హాఫ్ ముగిసే సరికి ఇంగ్లండ్‌ను 4-0తో తిరుగులేని స్థితిలో నిలిపాడు. తొలి అర్ధ భాగంలో ఫ్రాన్స్ ఎలాంటి గోల్ చేయకపోవడంతో ఇంగ్లండ్ సునాయసంగా గెలుస్తుందని అంతా భావించారు. కానీ సెకెండ్ హాఫ్‌లో మాత్రం ఫ్రాన్స్ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చింది. కెప్టెన్ ఎంబాపే 48వ నిమిషంలో ఫ్రాన్స్‌కు తొలి గోల్‌ను అందించాడు. వెంటనే 54వ నిమిషంలో ఫ్రాన్స్ ఫార్వర్డ్ బ్రాడ్లీ బార్కోలా మరో గోల్ సాధించాడు. ఆ తర్వాత 66వ నిమిషంలో ఎంబాపే మరో గోల్ కొట్టడంతో స్కోరు 4-3కి చేరింది. దీంతో ఇంగ్లండ్ డౌగౌట్‌లో ఒక్కసారిగా టెన్షన్ వాతావారణం నెలకొంది. అయితే ఫ్రాన్స్ జట్టు మ్యాచ్‌ను సమం చేసేలా కనిపించిన సమయంలో, ఇంగ్లండ్ స్టార్ బుకాయో సాకా మరోసారి సత్తాచాటాడు. 87వ నిమిషంలో లభించిన పెనాల్టీని గోల్‌గా మలిచి తన హాట్రిక్‌ను పూర్తి చేసుకున్నాడు. ఈ గోల్‌తో ఇంగ్లండ్ 5-3 ఆధిక్యంలోకి వెళ్లింది. అదనపు సమయంలో ఫ్రాన్స్ మళ్లీ గోల్ సాధించి పోటీలో నిలిచింది. కానీ మ్యాచ్ ఆఖరి నిమిషంలో ఇంగ్లండ్ మిడ్ ఫీల్డర్ జూడ్ బెల్లింగ్‌హామ్ మరో గోల్ కొట్టి తన జట్టు విజయాన్ని 6-4తో ఖరారు చేశాడు. ఈ అద్భుత విజయంతో ఇంగ్లండ్ బ్రాంజ్ మెడల్ సొంతం చేసుకుంది. 1966 తర్వాత ఫిఫా ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ ఓ మెడల్ సొంతం చేసుకోవడం ఇదే తొలిసారి.

EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAl, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/